THE ANDHRA PATRIKA, MADRAS.

సకలార్థ సహకార సంఘములు
నిర్మాణము, నిర్వహణము ఎట్లు?
రచయిత: శ్రీ నరసింహదేవర సత్యనారాయణ
వెల 5/- రూపాయిలు:
కలయువారు: ఆలమూరు కో-ఆపరేటివు హోలుబ్యాంకు, ఆలమూరు, తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రపత్రిక

ఆంధ్ర, సీడెడ్, నైజాంలలో
వినోదావారి
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది.

Regd. No. M 1118 సంపుటం 38. సంచిక 131 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 11-8-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

ఆంధ్రరాష్ట్రానికి ప్రతికూలంగా ఉన్నవారిలో పరివర్తనతీసుకురండి'

రైల్వే కార్మికసమ్మె వాయిదా
కార్యాచరణసంఘ నిర్ణయం

రెండు నెల్ల అనంతరం పరిస్థితుల పునఃపరిశీలనకు తీర్మానం

బొంబాయి, ఆగస్టు 10: ఆగస్టు 27 వ తెదినుండి సమ్మె ప్రారంభించే నిర్ణయాన్ని రెండు నెలలవరకు ఆపు చేయ అ. భా. రైల్వే పనివారి ఫెడరేషను కార్యాచరణ సంఘంవారు నేడు తీర్మానించారు.

రెండు నెలల తరువాత దేశమునందలి రాజకీయ పరిస్థితులను కార్యాచరణ సంఘమువారు పునఃపరిశీలించి సమ్మె విషయం నిర్ణయం చేస్తారు.

కార్మికుల న్యాయ సమ్మత మైన కోర్కెల పరిష్కారానికి తగిన ఏర్పాటు చేయకుండా సమ్మెలను నిషేధించడానికి ఈ బిల్లు ప్రారంభమున పార్లమెంటులో ప్రతిపాదించిన బిల్లును సంఘమువారు ఖండించారు.

వివిధ రైల్వేలలో పనివారు నేడు అందజేయాల్సిన సమ్మె నోటీసులను ఆపుచేయాలని అనుబంధ యూనియనులకు పలహోయిత్వ కార్యాచరణసంఘం వారు కడుదీర్ఘ సమావేశానంతరం నిర్ణయించారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి అధ్యక్షతను జరిగిన యీ సమావేశము రాత్రి 7½ గంటలసేపు జరిగింది. రాత్రి 2 గంటలకు ముగిసింది. ఫెడరేషను అధ్యక్షులు కె. ని ప్రధాని, రైల్వే శాఖ మంత్రులకును మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగాను ప్రస్తుత విషమ పరిస్థితులలో ప్రభుత్వ విజ్ఞప్తిని మన్నించే హృదయపూర్వక మైన వాంఛకు చిహ్నంగాను కార్యాచరణ సంఘం వారు తమనిర్ణయంచేశారు. పరిష్కారం కావలసి వున్న సమస్యలను సంతృప్తికరంగా పరిష్కారమయ్యేటట్లు మరి చేందుకుగాను రాబోవు రెండు మాసముల పరిస్థితులను పునఃపరిశీలించ వలసి వారు నిశ్చయించారు. ప్రధాన పర్వములలో సమ్మెలను నిషేధించడానికి ఈ బిల్లు ప్రారంభమున పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని, వారు కోరారు. ఈ బిల్లును ఉపసంహరించుకోనియెడల అధమపక్షము దానిని సవరించి భద్రతా కారణాలకుగాను సమ్మె నిషేధం అమలులోనున్న కాలంలో తగాదాల పరిష్కారానికి తగిన ఏర్పాటు చేయాలని కోరారు. తగాదాల పరిష్కారానికి కాయకారణం ప్రారంభించే విషయమై తమ అభిప్రాయాలను తెలుపు సమగ్ర తీర్మానపరచనకు కార్యాచరణ సంఘం వారు రేపు సమావేశమవుతున్నారు.

రైల్వేపనివారికి ప్రధాని, రైల్వే మంత్రుల విజ్ఞప్తి

దేశపరిస్థితులు విషమంగా వుండడం వల్ల సమ్మెచేయవలదని రైల్వే శాఖ మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారు రైల్వే పనివారి ఫెడరేషను అధ్యక్షుడగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిని కోరుతూ ఒక లేఖ వ్రాశారు. ఈలేఖను ప్రధాని పండిత నెహ్రూగారు గూడ సంపూర్ణంగా ఆమోదించారని తెలుస్తున్నది. పాకిస్థాన్-భారతదేశ సంబంధాలు విషమించాయని తెప్పతున్న ఈ లేఖను శ్రీజయప్రకాశ్ నారాయణ్ గారు రైల్వే పనివారి ఫెడరేషను కార్యవర్గ సభ, కార్యాచరణ సంఘసభ సంయుక్తసమావేశానికి నివేదించారు. పాకిస్థాన్-భారతదేశ సంబంధాలు తెడిసినందువల్ల ఉపద్రవకరమైన స్థితి యేర్పడిందని ఈ కారణంచేత రైల్వేపనివారు సమ్మె సమస్యను శాంతంగా, రాగద్వేషరహితంగా విచారించాలని శ్రీజయప్రకాశ్ గారు సభవారిని కోరినట్లు తెలుస్తున్నది. రైల్వే పనివారి ఫెడరేషను కార్యవర్గ శ్రీ గోపాలస్వామిఅయ్యం

(2-వ పేజీ చూడుడు)

స్వామి సీతారాంకు
రాజన్‌బాబు సందేశం

రాష్ట్ర ముఖ్యమంత్రివద్దకు ఆంధ్రా నందయాత్రికుల రాయబారం

చెన్నపట్నం ఆగస్టు 10: ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నేను నూటికి నూటయాభైపాళ్ళు సుముఖంగా ఉన్నాను. ఆ ఉద్దేశ్యంతోనే విభజనసంఘ కార్యకలాపాన్ని సత్వరంగా ముగింపచేశాం. ఇక చర్యతీసుకోవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే" అని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామి రాజాగారు తమతోచెప్పినట్లు స్వామీ సీతారాం నేడుదయం ఆంధ్రపత్రిక విలేఖరికి చెప్పారు.

ఆంధ్రానందయాత్రికుల స్వామి సీతారాం నాయకత్వాన నేడుదయం 9 గంటలకు ముఖ్యమంత్రిని వారిఇంటిలో కలుసుకుని ఒక విజ్ఞాపనను అందజేశారు.

ఇతః పూర్వం స్వామిజీ భారత రిపబ్లిక్ అధ్యక్షునికి ఒక సందేశం పంపించి వున్నారు. అందుకు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గారు సమాధాన మిస్తూ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి తామంతా పూర్తిగా సుముఖంగానే ఉన్నామనీ, అయితే స్థానికంగా ఉంటున్న ప్రాతికూల్యం పూర్తిగా తొలగాల్సి ఉందనీ అందుకు తీవ్రంగా ప్రచారంజరపవలసిందని సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది. ప్రాయోపవేశ సంకల్పాన్ని విరమించి ప్రతికూలశక్తుల్లో రాష్ట్రానికి అనుకూలంగా పరివర్తన తీసుకురావడానికి కృషి చేయవలసిందని ఉద్బోధించారని కూడా తెలుస్తున్నది.

వివరాలు

మద్రాసు ముఖ్యమంత్రి పూసపాటి కుమారస్వామి రాజాగారిని నేటి ఉదయం 10 గం. లకు ఆంధ్రానందయాత్ర మండలి పక్షమున శ్రీ స్వామి సీతారాంగారి అధ్యక్షతన నేతి వెంకటాచలపతి, తుమ్మల బసవయ్య, తుమ్మల దుర్గాంబ, ఆర్. కె. రామలింగారెడ్డి, ఉప్పులూరి వెంకటకృష్ణయ్య గారలు అడయారులో దర్శించి ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు రాష్ట్ర ప్రభుత్వము

(2-వ పేజీ చూడుడు)

రక్షణ ఏర్పాట్లను సడలించం
లియాఖత్‌అలీకి నెహ్రూ సమాధానం

పాకిస్థాన్ వైఖరిమారనంతవరకు చేయకల్గింది లేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పాకిస్థాన్ ప్రస్తుతవైఖరి మారనంతవరకు ఇండియాలో ఎట్టిప్రభుత్వము గాని, దేశ రక్షణనిమిత్తం చేసిన కట్టుదిట్టాలను ఎంతమాత్రమూ సడలించదు అని పండిట్ నెహ్రూ లియాఖతాలీకి ఆగస్టు 9-వ తేదీన ఒక ప్రత్యుత్తరాన్ని పంపుతూ, అందులో స్పష్టం చేశారు.

లియాఖతాలీ "శాంతి సందేశాన్ని వ్యాఖ్యానిస్తూ, ఆ శాంతిపథం పాకిస్థాన్‌కు కాశ్మీర్ మీద యుద్ధానికి దిగే అధికారాన్ని దత్తంచేసేదిగా ఉన్నదని నెహ్రూ విశదంచేశారు. కాశ్మీర్ మీద యుద్ధానికిదిగే అధికారం ఒక పాకిస్థాన్‌కు వున్నట్లు జారీచేయబడ్డ వ్యక్తం అవుతుంది. అంతిశబ్దాల పరిశీలనార్థం అందులో మీకేమీ కన్పించడం లేదు. మేము మీ కోర్కెలకన్నా లొంగి రావాలి, లేదా మీ బలానికన్నా సురికావాలి, ఇదే మీ శాంతిపథకంలో మాకు గోచరిస్తున్న అర్థం. అందులో ఈ రెండు మార్గాలలో దేన్నో ఒకదాన్ని అనుసరించవలసిందని మమ్మల్ని కోరుతున్నారు" అని నెహ్రూ అన్నారు.

అసలు విషయాలను తీవ్రంగా యూహిస్తూ, అర్థంకాని ఆరోపణలు చేస్తూ, మా మీద యుద్ధ ప్రచారాన్ని మీరు సాగిస్తూ వున్నా, పాకిస్థాన్‌తో శాంతియుతమైన, స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలనే మేము కోరుకుంటున్నాం. పాకిస్థాన్ మీద యుద్ధానికి దిగరాదని కృతనిశ్చయులం అయివున్నాము. ఇక మీ మా పడతలను, మీ మా ఆశయాలను, వుద్దేశాలను పరిశీలించి బాగోలను నిర్ణయించే అధికారాన్ని చరిత్రకు వదిలివేద్దాం అని నెహ్రూ ఈ వుత్తరంలో వ్రాశారు.

నూనె రసీదులపై తాత్కాలిక ఒప్పందం కుదుర్చుకోవాలి

పర్షియాకు బ్రిటిష్ ప్రతినిధి సూచన: ఇతర అంశాలు విశదీకరించమని సమాధానం

టెహరాన్, ఆగస్టు 9: అబదాన్ రేవులో నూనె ఓడల అధికారులు ఇవ్వవలసిన రసీదుల విషయమై తాత్కాలికంగా ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుని, నూనె ఎగుమతులను మళ్లీ సాగనివ్వవలసినదని బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు రిచర్డ్ స్టోక్స్ పర్షియా ప్రభుత్వానికి సూచించినట్లు పర్షియన్ వర్గాలు నేటిరాత్రి చెల్లడించారు.

ఎగుమతులను పొగనివ్వటం కోసం రసీదుల సమస్యను అత్యవసర వ్యవహారంగా పరిగణించి తాత్కాలిక ఒప్పందాన్ని కుదుర్చుకో వలసినదనీ, ఈలోపల నూనె జాతీయకరణ సమస్యమీద సమగ్ర ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుకునే ఉండాలనీ, ఆయన గత సోమవారంనాడు పర్షియా ప్రభుత్వానికి అందజేసిన ఒక నివేదికలో సూచించారు.

బ్రిటిష్, పర్షియన్ ప్రతినిధి వర్గాలు నేటిరాత్రి తమ మూడవ సమావేశంలో, రసీదుల తగాదాపై సమాధానం సాధించే నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించారు. తాత్కాలిక ఒప్పందం కుదిరిన తక్షణం నూనె ఓడలు అబదాన్‌కు రావాలన్న కోరికను స్టోక్స్ చెల్లడించినట్లు పర్షియా ప్రతినిధివర్గ సభ్యుడు కరీం సంజాబీ తెలియజేశారు.

నేటి రాత్రి నియమించ బడ్డ ఉపసంఘంలో పర్షియా తరపున నూనె కమిషన్ సభ్యుడు డా॥ అలీషాయిగాన్, బ్రిటిష్ తరపున బ్రిటిష్ కక్షుత్వాదక పదార్థశాఖ సహాయ కార్యదర్శి ఫెర్గ్యూసన్, ఒక ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ఉద్యోగి ఉంటారు.

నిన్నటి సమావేశంలో పర్షియా ప్రతినిధి వర్గానికి చేసిన కొన్ని సూచనలను వివరించ వలసినదని స్టోక్స్‌ను కోరుతూ పర్షియా మంత్రివర్గం ఒక లేఖను నేటి రాత్రి తియారు చేసింది.

నేటి సమావేశంలో ఫెర్గ్యూసన్ పరిశ్రమల జాతీయకరణంలో బ్రిటిష్ అనుభవాలనూ, సాధకబాధకాలనూ వివరించారు. తరవాత సమావేశం శనివారం సాయంత్రం జరుగుతుంది.

మొసాదిక్‌కు తీవ్రవాదుల హెచ్చరిక

నేడు పర్షియన్ పార్లమెంటులో, ప్రధాని మొసాదిక్‌ను గట్టిగా సమర్థించే వారిలో ఒకరుగా భావించబడుతున్న హుయారీజాదే అనే సభ్యుడు మాట్లాడుతూ, "ప్రస్తుత నూనె సంప్రదింపుల్లో పాల్గొంటున్న పర్షియన్ ప్రతినిధివర్గం ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి లొంగిపోయే పరిహారాలను గురించీ, బ్రిటనుకు నూనె అమ్మే విషయాన్ని గురించి మాత్రమే చర్చించటానికి అధికారం ఉన్నది. ఇంక ఏవిషయమైనా ఏర్పాట్లు జరిగినా పర్షియా ప్రజలు దానిని సమర్థించరు" అని ఉద్ఘాటించారు.

పార్లమెంటులో అధికసంఖ్యాకులు ఈ ఉద్ఘాటనను ఆమోదిస్తున్నట్లు కనిపించదు. కష్యార్ పాదన్ అనే సభ్యుడు మాట్లాడుతూ నూనె జాతీయకరణ శాసనంలోని 9 అంశాల్లో ఏఒక్కటి తీరుపోయినా, తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టపరిచారు.

మక్కీ వ్యాఖ్యానం

పర్షియానూనె జాతీయకరణసంఘ కార్యదర్శి హుసేన్ మక్కీ నేడు అబదాన్‌లో ఒక ప్రకటనచేస్తూ నూనె పరిశ్రమలో ఎక్కువ భాగాన్ని చేజిక్కించుకోవచ్చునని బ్రిటిష్ అభిప్రాయ పడుతున్నట్లయితే, పొరబడినదనే చెప్పాలి." అని అన్నారు. ఈయన రేపు టెహరాన్‌కు వచ్చి మూడు రోజులు ఉండి అబదాన్ తిరిగి వెడతారు.

అస్సాము లంకలపై పాకిస్థాన్ దురాక్రమణ

సాయుధపోలీసులను ఉపసంహరించాలని ఇండియా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఆగస్టు 9 అసాము పందలి గోల్పారా జిల్లాలో బ్రహ్మపుత్రానదిలోవున్న డైనోబార్, ఏలపారా ద్వీపాలను ఆక్రమంగా ఆక్రమించినందులకు భారత ప్రభుత్వం వారు పాకిస్థాన్ ప్రభుత్వానికి ఆక్షేపణ అందజేశారు. ఈ ద్వీపాలను ఉభయులం సమష్టిగా పర్యవేక్షించి వాటిలో నిర్ణయించే వరకు ఆ ద్వీపాల నుండి సాయుధ పోలీసులను ఉపసంహరించాలని భారత ప్రభుత్వంవారు పాకిస్థాను ప్రభుత్వాన్ని కోరారు.

భారత ప్రభుత్వ విదేశాంగ శాఖవారు ఈ సందర్భాన్ని నేడు ఒక ప్రకటనచేస్తూ ఈక్రింది విషయాలు తెలియజేశారు:—

"ఈరెండు ద్వీపాలు గోల్పారా జిల్లాలో గారోపూరు జమీందారీ ఎస్టేటులోనివి. ఈ ప్రాంతములో పాకిస్థాన్ భారతదేశాల పరిహద్దు గీటు, బ్రహ్మపుత్రానది కయ్యమీద అనేక మైళ్లవరకు వ్యాపించివుంది. ఈ గీటు అనేక ద్వీపాల మధ్యగా వెళ్లుతున్నది. కొండ్రు పేరుకోడంవల్ల ఈ ద్వీపాల స్థానము అప్పుడప్పుడు మారుతూ వుంటుంది. ఈ రెండు ద్వీపాలు పరిహద్దు దగ్గరవున్నవి. ఇవి గారోపూరు జమీందారీ ఎస్టేటులోని బసుటచేత ఆ ఎస్టేటు రెవెన్యూ అధికారులు పాసుభూములను కొలిచి సిస్తు నిర్ణయించడానికి సంవత్సరానికి రెండుసార్లు అక్కడికివెళ్లుతూ వుంటారు. మే 10వ తేదీన గారోపూరు రాజా ఎస్టేట్ కనంగో ఇద్దరు మిత్రులతో దైఖోబార్ ద్వీపానికి వెళ్లాడు. అక్కడ వున్న తూర్పు బెంగాలు సాయుధ పోలీసులు వారిని అరెస్టుచేసి, కొన్నాళ్లు నిర్బంధంలో వుంచి, తిరువాత వదలివేశారు.

జూన్ 10 వ తేదీన తూర్పుబెంగాలు సాయుధ పోలీసులు ఈ రెండు ద్వీపాలను ఆక్రమించుకొన్నారు. అనగా పరిహద్దు గీటును అతిక్రమించి వారు మూడు నాలుగు మైళ్లు ముందుకు వచ్చారు. తూ. బెంగాలు పోలీసులు భారతి భూభాగంలోని చేహాలాడ్ చార్ ద్వీపానికిగూడా వచ్చారు. వారు ఆ ద్వీపాన్ని ఆక్రమించుకోలేదు. చాకిదారు పన్నరాబట్ట ప్రయత్నించారు. ఇక్కడ పరిహద్దు గీటు స్పష్టముగా నిర్ణయింపబడకపోవుటచేత నిష్కర్షగా చెప్పడానికి వీలులేదు. గాని పాకిస్థాన్ సాయుధపోలీసులు ఆక్రమించిన ద్వీపాలలో విశేషభాగం గోల్పారా జిల్లాలోనిదనుట నిస్సందేహం. ద. సాల్మారా పోలీసు స్టేషనువారు ఈ ద్వీపాలపై యింతవరకు క్రిమినల్ అధికారాలు చెలాయిస్తూ వుండటంచేత, పరిహద్దుగీటును ఉభయులు పర్యవేక్షించి, నిర్ణయించేవరకు పాకిస్థాన్ తాత్కాలికంగా యుండకూడదు. గారోపూరు జమీందారీ ఎస్టేటు అధికారిని పాకిస్థానీ సాయుధ పోలీసులు అరెస్టు చేయడంకూడా అక్రమము. ఈ సంఘటనల విషయమై సమష్టిగా విచారణ జరపాలని, అని జరిగిన వెంటనే గోల్పారా డిప్యూటీ కమిషనరు రంగపూరు డిప్యూటీ కమిషనరును కోరాడు. ఈ ప్రాంతాన్ని సమష్టిగా పర్యవేక్షించాలని అస్సామ్ ప్రభుత్వం కూడా తూ. బెంగాలు ప్రభుత్వానికి వ్రాసింది. కాని సమష్టి విచారణకు గాని, సమష్టి పర్యవేక్షణకు గాని యింతవరకు పాకిస్థాను సమ్మతి తెలియజేయలేదు. సమష్టిపర్యవేక్షణ, పరిహద్దులనిర్ణయం జరిగే వరకు ఈ ద్వీపాలనుండి సాయుధ పోలీసులను ఉపసంహరించాల్సిందని భారత ప్రభుత్వంవారు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు పాకిస్థాను అంగీకరిస్తే సమష్టిపర్యవేక్షణ జరిగే వరకు భారత ప్రభుత్వంవారు తమ సాయుధ పోలీసులను పంపరనిగూడ తెలిపారు. చాకీదారిపన్ను వసూలు చేయడానికి సబ్‌కలెక్టరు గ్రామానికి

(2-వ పేజీ చూడుడు)

యుద్ధ విరమణ చర్చలు తిరిగి ప్రారంభం

టోకియో, ఆగస్టు 10: నేడు సరిగ్గా 1½ గంటలకు కేసాంగులో 5 రోజులు అవాంతరం ఏర్పడిన అనంతరం తిరిగి సమితిప్రతినిధులు, కమ్యూనిస్టు ప్రతినిధులు నేడు కలుసుకొన్నారు.

ఇవ్వాళ మధ్యాహ్నం 1½ గంటలకు కేసాంగ్ సమాలోచనలను తిరిగి తాము ప్రారంభించడానికి సిద్ధంగా వున్నట్లు సమితి ముఖ్య ప్రతినిధి వైస్ అడ్మిరల్ జాయ్ కమ్యూనిస్టు ప్రతినిధి జనరల్ నామ్‌ఇల్‌కు ఒక సందేశాన్ని అందజేశారు.

సమితి ప్రతీహారి కల్నల్ జేమ్సు, టి. ముర్రే ఈ సందేశాన్ని కమ్యూనిస్టు ప్రతీహారికి ఇవ్వాళ 9½ గంటలకు పున్‌మున్‌జమ్ వద్ద అందజేశారు

ఆగస్టు 9 వ తేదీనాడు జనరల్ కియోఇక్, జనరల్ పెంగ్ టే హువాయిలు అందజేసిన సందేశంలో కేసాంగ్ తాటస్థ్యాన్ని ఇక భగ్నంచేయమని ఇచ్చిన హామీని పురస్కరించుకొని జనరల్ రిడ్జివే జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి తామీ సమాలోచనలో తిరిగి పాలుగొనుచున్నట్లు వైస్ అడ్మిరల్ జాయ్ ఇందులో స్పష్టంచేశారు.

కమ్యూనిస్టుల ఆక్షేపణ

కమ్యూనిస్టు ప్రతినిధివర్గం ఎక్కువస్తున్న కొరుమీద సమితి విమానాలు దాడిచేసినందుకుగాను నేడు వారు సమితి ప్రతినిధికి ఒక ఆక్షేపణను తెలియజేశారు. ఈ దాడి ఆగస్టు 7 వ జరిగిందని వారు అంటున్నారు

(2 వ పేజీ చూడుడు)

అభివృద్ధిప్రణాళికల అమలు
జరపడానికి అదనపు పన్నులు

రాష్ట్రప్రభుత్వ కార్యక్రమాన్ని వివరిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

మదరాసు, ఆగస్టు 10: పంచవర్ష ప్రణాళిక అమలుకు కావలసిన రు. 137 కోట్లను ఎట్లు సేకరించదలచిందీ ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నిన్న సాయంత్రం లయోలా కాలేజీ కామర్సు సంఘంలో ప్రారంభోపన్యాసం చేస్తూ సూచించారు. ప్రిన్సిపాల్ ఫాదర్ డి. గార్డన్ అధ్యక్షత వహించారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఇలా చెప్పారు: సాంఘిక సేవకని ప్రత్యేకించిన రు. 80 కోట్లను మదరాసు ప్రభుత్వంవారు వాడదలచారు. నీళ్ళబంధి తగ్గింపు పాడుపువల్ల మిగిలే రు కోట్లు, కేంద్ర ప్రభుత్వంవద్ద నిల్వయున్న ప్రావిడెంటుఫండు డిపాజిటు 8 కోట్లను కూడా అభివృద్ధి ప్రణాళికలకు వినియోగిస్తారు. ప్రజలమండి రు. 17 కోట్ల బుణము, రిజర్వుబ్యాంకువద్ద యున్న సెక్యూరిటీలను మార్చి, 27 కోట్లు సంపాదించడానికి ప్రభుత్వము వారు నిశ్చయించారు. రు. 80 కోట్లు సహాయం చేయాలని ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరింది. పోతే ఇంకా 30 కోట్లు కావలసివుంది. ఈ లోటు పూడ్చడానికి ప్రభుత్వంవారు వచ్చే రెండు సంవత్సరాల్లో ఏటేటా రు. 4 కోట్లు వచ్చే పన్నులు వేయ సంకల్పించారు.

"ఇటీవల కేంద్రప్రభుత్వంవారు విడుదలచేసిన ప్రణాళికపై ఆధారపడే కాంగ్రెసు ఎన్నికప్రణాళిక తియారు అయింది. గత అయిదేళ్లలో చేసిన పనిని, వచ్చే అయిదేళ్లలో చేయ సంకల్పించిన పనినిబట్టి ప్రజలు కాంగ్రెసును పరీక్షించవలసి వుంటుంది. ఎన్నిక

(2-వ పేజీ చూడుడు)

పంజాబ్‌పై రిపబ్లిక్ అధ్యక్షుని అధ్వర్యం

బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 9: పంజాబు రాష్ట్ర పరిపాలనాధికారాన్ని స్వాయత్తం చేసుకుంటూ అధ్యక్షుడు తమ సమ్మతి జారీచేసిన భర్త్యాజాను పార్లమెంటు ఈవేళ ఆమోదించింది.

హోం శాఖామంత్రి శ్రీ కె. రాజగోపాలాచారిగారు భర్త్యాజాను ఆమోదించ వలసిందిగా కోరుతూ పార్లమెంటులో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పరిపాలనాధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లోంచి తప్పించవలసి వచ్చినందుకు తాము ఎంతో విచారిస్తున్నామనీ, కాని ప్రస్తుతం కన్పిస్తున్న మార్గాంతరా లన్నిటిలోకి తాము అనుసరించిన పద్ధతే ఉత్తమమైనదిగా కన్పిస్తున్నదని రాజగోపాలాచారిగారుఅన్నారు "పంజాబులో ఏర్పడిన ఈ చిక్కులు అనతికాలంలోతొలగిపోయి, సాధారణ రాజ్యాంగవిధులను అనుసరించి పరిపాలన సాగించడానికి సావకాశం ఏర్పడగలదని ఆశిస్తున్నాను.

కొన్ని తప్పనిసరి కారణాలు ఉండబట్టే అధ్యక్షుడు ఈ ఉత్తర్వును జారీ చేయవలసి వచ్చిందని రాష్ట్రప్రజలు ఆకళించుకో గల్గాలు అంటే గాదు గవర్నరు చేసిన విజ్ఞప్తిని పాటించి ప్రజాసామాన్యం సహకరించి శాంతిభద్రతలను ప్రదర్శిస్తున్నా రవడానికి కూడ వంకే లేదు" అని రాజగోపాలాచారిగారు అన్నారు.

అనంతరం, సర్దార్ భోపేందర్ సింగ్ గారు చర్చను ఉపక్రమిస్తూ, పరిపాలనాయంత్రాన్ని తిరిగి ఏర్పరచి లోటుపాట్లనుసవరించడానికి గవర్నరు అప్పుడే ప్రారంభించారనీ, ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయంగా వుందనీ అన్నారు.

అకాలీ నాయకుడు సర్దార్ హుకుమ్ సింగ్ తీర్మానాన్ని బలపరుస్తూ, రాష్ట్ర పరిపాలనాధికారాన్ని అధ్యక్షుడు హస్తగతం చేసుకోవడం ప్రజలకు బాలా సంతృప్తి కల్గించిందనీ, ఏదో మహాభారం తొలగిపోయినట్లు అనిపించిందనీ అన్నారు

పోపలిస్టు సభ్యులు ఆర్. వేలాయుధన్, దామోదర్ స్వరూప్ సేఠ్‌లు తీర్మానాన్ని విరమిస్తూ భారత ప్రభుత్వం ప్రజాస్వామ్యసూత్రాలను భంగిస్తున్నదన్నారు.

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ గారు "ఈ ఉత్తర్వు చేయడం ఒక వేళ తప్పనిసరి అయిందే అనుకుందాము, అయినాగానీ, అసలిట్టి పరిస్థితులను ఏర్పడనివ్వడం శోచనీయం" అన్నారు.

డా॥ పంజాబురావ్ దేశముఖ్, ఎన్. జి. రంగాగారలు "రాష్ట్రాల పరిపాలనాధికారాన్ని స్వాయత్తం చేసుకోవడం ఒక అవవాయితీగా ఏర్పడిపోదని ఆశిస్తున్నా" మన్నారు

ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు సంఘంవారి వారపత్రిక.
కాంగ్రెసు
సంపాదకుడు: వట్టికోండ రంగయ్య
సాలు చందా రు. 6 లు. వి. పి. లు పంపబడవు
శ్రీ టాండన్, గౌతమ్, కళా వెంకటరావు, మున్షీ, మేహతాబ్, కుమారస్వామిరాజా, చంద్రమౌళి, గోపాలరెడ్డి ప్రభృతుల సందేశాలతోను; శ్రీ మొపర్తికంటి తిరుమలరావు, పంటవరెడ్డి, గొట్టిపాటి బ్రహ్మయ్య, నోరి నరసింహశాస్త్రి, గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి, సీతారామమూర్తిచౌదరి మొదలైనవారి వ్యాసాలతోను
ప్రారంభసంచిక ఆగస్టు 13 వ తేదీనే వెలువడుతుంది.
½ డెమ్మీసైజు: 24 పేజీలు వెల రెండుఅణాలు
ఏజంట్లు లేనిచోట్ల డిపాజిట్లు కట్టగల సమర్థులైన ఏజంట్లు కావాలి అడ్వర్టయిజుమెంట్లకు, తిదితర వివరాలకు వెంటనే వ్రాయండి
మేనేజరు, కాంగ్రెసు, పురుషోత్తం బిల్డింగ్సు, మద్రాసు2

గంటల పంచాంగం

శుభ సంవత్సరం శ్రావణ శుక్ల నవమి
1951 సం॥ ఆగస్టు 11 శనివారం
శుక్ల నవమి రా 8.42 వరకు వ 10.1
వర్జ్యం వ 1.45 ల 3.15 కు.
శుక్ల దశమి ఆగస్టు 12 ఆదివారం
శుక్ల దశమి రా 12.6 అనూ వ 8.29
వర్జ్యం వ 1.39 ల 3.7 కు.

ఆంధ్రపత్రిక

ఉచితమైన మొదటిరోజుల పత్రిక.
ఉత్ప్రియము తన మనుజుల కగు శా
శ్వతులను కనిపేయుటకునికి పరమాయము
కరమదర్శనపతమం కెంన్ (సుమారాంకము)

శుభ సం॥ శ్రావణ శుక్ల నవమి
శనివారం

రైల్వే కార్మికసంఘ నిర్ణయం

ఈ నెల 27 వ తేదీ నుంచీ, తమ కోరికలు ఈడేరే వరకూ సమ్మె చేయడానికి రైల్వే కార్మికులు తీర్మానించారు. వారు ఆ తీర్మానం చేసేనాడు పరిస్థితులు ఎలావున్నవో, తిరిగి ఇప్పుడు ఆ సంకల్పాన్ని రెండు మాసాల వరకూ ఆచరణలో పెట్టకుండా ఉండటానికి తీర్మానించినప్పుడూ అలాగే వున్నవి. ఈ విషయాన్ని వారు ఆ వారాలు తమకై తాము గుర్తించలేక పోయినా, కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు రైల్వే పనివారికి తెలిసివచ్చే విధంగా చెప్పడం జరిగింది. అయినా రైల్వేకార్మిక సంఘం కార్యవర్గం ఈ నెల 27 నుంచీ సమ్మెను సాగించడానికే తీర్మానించింది.

పోరీ విధంగా తీర్మానించిన తరువాత, తపాలా, తంతి పనివారుకూడా కొన్ని కనీస కోర్కెలను పేర్కొని ప్రభుత్వం ఆ కోర్కెలను తీర్చడానికి చర్యతీసుకొనక పోతే ఈ 25 నుంచే సమ్మె ప్రారంభించవలసివుంటుందని హెచ్చరించారు. నెత్తిమీదికి వస్తేగాని విజ్ఞస్థితిని తెలుసుకోగల శక్తి మనిషికి లేదు. ఆ విధంగా జరగడానికి వీలు కూడా నివ్వకుండా అయినా కార్మిక సంఘాలు ఎన్నికలు పూర్తి అయ్యి క్రొత్త ప్రభుత్వాలేర్పడి, వాటి విధానాలు ప్రకటితమయ్యే వరకూ ఈ సమ్మె సంకల్పాన్ని విరమించడం వారికీ, దేశానికీకూడా మంచిది.

మద్రాసు ప్యాసింజెరు పట్టాలు తప్పుట

రైళ్ల రాకపోకలకు అవరోధం

విశాఖపట్టణం, ఆగస్టు 10. నేటి పునర్యం వాల్తేరుమండి మద్రాసుకు పోతున్న నెం. 82 రు ప్యాసింజరు బండితాలూకు ఒక పెట్టె ఎలమంచిలి, బయ్యవరం స్టేషన్ల నడుమ పట్టాతప్పి పోయింది ఎవరికీ దెబ్బలు తగలలేదు. ఈ అవరోధం మూలంగా మద్రాసుకు పోతున్న మెయిల్ ను వాల్తేరుస్టేషన్‌లో నిలిపివేశారు. పామర్లకోట-వాల్తేరు బండ్లు ఎలమంచిలిదాటి నడవటం లేదు అవరోధాన్ని తొలగించేందుకు క్రేన్ బండి పంపించారు.

మధ్యాహ్నంలోగా పట్టాలతో లాగి పోయిన పెట్టెను మళ్ళీ మామూలుగా బద్దీలపైకి ఎక్కించివల్లనూ తెలుస్తున్నది. మద్రాసుకు పోయే మెయిలు 3 గంటలు ఆలస్యంగా బయలు దేరింది. రైలుపెట్టె బద్దీలు తప్పిపోయిన తరువాత 4 గంటల సేపటిలో గాయపడ్డ అవరోధాలు లేకుండా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడింది.

కరాచీకి పాల్ హాఫ్‌మన్ రాక

కరాచీ, ఆగస్టు 9: పోర్డు ధార్మిక వ్యవస్థ అధ్యక్షులు పాల్ హాఫ్‌మన్ ఇచ్చటకు వచ్చారు ఇచ్చట ఒక శిక్షణ శిబిరం వుంటారు. తూలోపల ఆయన లియాఖతాలీఖాన్‌ను, ఇతర పాకిస్తాన్ మంత్రులను కలుసు కుంటారు. పోయిన వారంరోజుల ఆయన తన బృందం తో సహా ఢిల్లీ బయలుదేరుతారు.

ఇచ్చట తన్ను కలుసుకున్న పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, ఇండియా పాకిస్తాన్‌ల పట్ల తనకెంతో ఆదరణ వున్నదని హాఫ్‌మన్ అన్నారు.

వలసి వస్తుంది. ఋణాలు చేయవలసివస్తుంది. ప్రారంభించిన అభ్యుదయ పథకాలను అన్నింటినీ ఆపుచేయవలసి వస్తుంది. ఇన్ని ఆర్థికసమస్యలను ఎదుర్కోవలసి వుండగా ప్రభుత్వం రైల్వే పనివారి వేతనాలను హెచ్చింపచడం సాధ్యంగాదు. అయితే ఈ ప్రమాదంతొలగి పోయి తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడినప్పుడు యీ విషయాన్ని సమగ్రంగా విచారించి అప్పటిఅవకాశాన్ని బట్టి తీర్మానంచేయగలమని హామీ ఇవ్వడం ప్రభుత్వం చేయవలసిన పని. అలా చేయకపోవడం వల్ల కార్మికులు సమ్మెకు సన్నద్ధం కావడం జరిగింది. ప్రభుత్వం ఆ విధంగా వ్యవహరించడం ఎంత గర్హ్యమో, కార్మికులు ఈ విధంగా సమ్మెకు సన్నద్ధం కావడంకూడా అంతగర్హ్యమే.

తొందర పడి చేసినవిర్ణయాన్ని అమలు జరపడాన్ని వాయిదా వేయడానికి ఆఖరు క్షణంలోనే అయినా కార్మిక సంఘ కార్యవర్గం నిర్ణయించడం హర్షింపతగ్గది. కార్మిక నాయకత్వం కేవలం తమ, తమవర్గ అపేక్షలనేగాక, దేశావసరాలను కూడా గమనించి పరిశీలించ వలసిన అవసరాన్ని గుర్తించడం శుభసూచకం. రైల్వేకార్మిక నాయకులు నిన్న చేసినతీర్మానం అన్ని కార్మిక సంఘాలకూ భవిష్య ద్విధాన నిర్ణయంలో తోడ్పడగలదు.

తంతీ, తపాలా పనివారి సంఘ కేంద్ర సలహా సంఘం రైల్వే కార్మిక కార్యవర్గం కంటే ప్రశంసనీయంగా వ్యవహరించింది. పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్నవని, ఈ పరిస్థితులలో తంతీ, తపాలా పనివారు సమ్మెకు దిగడం మంచిదిగాదని సలహాఇచ్చింది.

దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగాల్సిఉన్నవి. జనవరి 3 న ప్రారంభమై 24 తో పరిసమాప్తం కాగలవని న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్‌గారు మొన్న పార్లమెంటులో ప్రకటించిరి. ఎన్నికలు ప్రక్రమంగా, ప్రశాంతంగా జరగడానికి కూడా సమ్మెలు ప్రతిబంధకాలు కాగలవు. కనుక కార్మిక సంఘాలు ఎన్నికలు పూర్తి అయ్యి క్రొత్త ప్రభుత్వాలేర్పడి, వాటి విధానాలు ప్రకటితమయ్యే వరకూ ఈ సమ్మె సంకల్పాన్ని విరమించడం వారికీ, దేశానికీకూడా మంచిది.

"భారతప్రభుత్వ చర్యలఫలితంగా క్లిష్టస్థితి కొంతవరకుచక్కబడింది"

పండిట్ నెహ్రూ అభిభాషణ: ప్రజలు మనోనిబ్బరంకోల్పోక శాంతంగా ఉండాలని ఉద్బోధ

న్యూఢిల్లీ ఆగస్టు 9: "కాశ్మీరుపై దురాక్రమణను ఇండియాపై దాడిగా పరిగణించడం జరుగుతుందని ఇండియా ప్రకటించిన కారణంచేత పాకిస్తానుతో యుద్ధం సంభవించే అవకాశాలు సన్నగిల్లినవి" అని ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు ప్రకటించారు.

ఢిల్లీ శివారులలోని భారతదారా వద్ద జరిగిన బహిరంగ సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఇలా ఉద్బోధించారు:- "ఈ సమయంలో ప్రజలు శాంతంగా ధైర్యంగా ఉండాలి. ప్రజాతంత్ర చర్యలు జరిపి ప్రజలలో భయం రేకెత్తించవద్దని వివిధ రాష్ట్రాల ప్రముఖ మంత్రులను ఆదేశించాను. అట్టి చర్యలు జరుపవలసిన అవశ్యకత ప్రస్తుతంలేదు. అవసరమయ్యే సందర్భంలో వాటిని తీసుకొనడం జరుగుతుంది. ప్రజలు ధైర్యంగా ఉండడమే ఇప్పట్లో అత్యంత ప్రధానమైన విషయం. ప్రమాద పత్రాలపై రక్తంతో సంతకాలు చేయడం భయాన్ని వ్యక్తం చేస్తుంది. అది ధైర్యానికి చిహ్నంకాదు."

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెసు సంఘ యాజమాన్యంక్రింద స్వతంత్రత్రిదన వార్షికోత్సవాల సందర్భంలో జరిగిన ఈ బహిరంగ సమావేశంలో దాదాపు 50 వేలమంది ప్రజలు పాల్గొన్నారు.

సైన్యబలం ప్రయోగించి కాశ్మీరును తమపరంకొనడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని ఆరోపిస్తూ పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీ పంపిన ఆఖరి తంతివార్తపై పండిత నెహ్రూ ఇలా వ్యాఖ్యానించారు:- "లియాకత్ అలీ సందేశంలో కొత్త విషయాలేమీ లేవు. అయినా, ఒకటి రెండు రోజులలో నే ఆయనకు సమాధానం పంపగలను. పరిహద్దుకు 20 మైళ్ళ దూరంవరకు పంపిన వైమానికులను ఇండియా ఉపసంహరించుకోవాలని పాకిస్తాన్ కోరుతున్నది. పాకిస్తాన్ దురాక్రమణకు పూనుకొనవచ్చునన్న భయం తొలగనంతవరకు ఇండియా అట్టి చర్యలజరపడం సాధ్యంకాదు. ప్రస్తుత పరిస్థితిలో వైమానికులను ఉపసంహరించడం దురాక్రమణ జరిపమని పాకిస్తాన్‌ను ఆహ్వానించడం వంటిది.

"ఇండియాపై దాడిజరగనంతవరకు ఇండియా పాకిస్తాన్‌తో ప్రయుద్ధం చేయదు. కాశ్మీరుపై దురాక్రమణను ఇండియాపై దాడిగా పరిగణించడం జరుగుతుందని పాకిస్తానుకు స్పష్టం చేశాము. కాశ్మీరుపై దాడి జరిగే పక్షంలో పోరాటం కేవలం కాశ్మీరులో మాత్రమే జరుగదు. ఇండియా, పాకిస్తాన్‌లకు కూడా విస్తరిస్తుంది."

ఇండియాలోని మతసంస్థల కార్యకలాపాలను పండిత నెహ్రూ అవహేళన చేశారు. ఈ సంస్థలు పాకిస్తాన్ ఉనికిని అని అయిన భయపడినవి అని ఆయన హెచ్చరించారు.

కాంగ్రెసు సంస్థలలో వీరికలపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇలా చెప్పారు:- "కాంగ్రెసు సంస్థలో కొన్ని దురాచారాలు ప్రబలినవి. కాంగ్రెసు పరిస్థితిని సంస్కరించడంద్వారా అట్టి దురాచారాలను తొలగించ వలసి ఉన్నది. అంతేకాని, అట్టి దురాచారాలు, అవినీతి ఉన్నాయనే సాకుపై కాంగ్రెసు వాదులు కాంగ్రెసు నుండి వైదొలగకూడదు. కాంగ్రెసు వారులను సమైక్యం చేయడానికి నేను చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి. అంతేమాత్రంతో నేనుప్రయత్నాలు విరమించ దలచడంలేదు. ఒకమార్గం విఫలమైతే మరొకమార్గం అవలంబించి కాంగ్రెసు వారులను సమైక్యం చేయడానికి ప్రయత్నించగలము.

"పాకిస్తాన్‌తో యుద్ధం సంభవించినట్లయితే సమ్మె ప్రారంభించనుంటూ రైల్వే పనివారు ప్రకటించారు. ఈ ప్రకటన నాకు సంతోషం కలిగించింది. అయితే నాకు కొదలనీవది అడికొరు. ఏది ఎలా జరుగుతుందో, చూద్దాం అనే వైఖరికి రైల్వేపని వారు స్వస్తి చెప్పాలి. దేశంలోని పరిస్థితులు ప్రస్తుతం విషమంగా ఉన్న కారణంచేత సమ్మె విరమించుకున్నామని రైల్వే పనివారు ఖండితంగా ప్రకటించాలి.

"స్వతంత్రం లభించినంత మాత్రం చేత దేశానికి భద్రత, సౌభాగ్యము చేకూరినట్లేనని ప్రజలు తలచకూడదు. స్వాతంత్ర్య సమపార్జనానంతరం మనకిక్కట్లు ఇతోధికమైనవి. ఇట్టి పరిణామం ఎందువల్ల సంభవించినదో ప్రజలు ఈ విషయాన్ని ఆకళింపు చేసుకున్నవారే ఆ సమస్యల పరిష్కారం సాధ్యం. ఇండోరులను విమర్శించుకొనడంవల్ల కాని, ప్రభుత్వాన్ని విమర్శించడం వల్లకాని ప్రయోజనమేమీలేదు."

ఒకటిన్నర గంటల సేపు జరిగిన ప్రసంగంలో ప్రధాని పండిత నెహ్రూ ఇంకా ఇలా చెప్పారు:- "స్వాతంత్ర్య సమర కాలంలో కొన్ని ఆదర్శాలు మనలను ఉత్తేజితులను చేశాయి. వాటిని ఎల్లప్పుడూ స్మృతి పథంలో ఉంచుకునే మార్గాన్ని గాంధీజీ మనకు బోధించారు. ఈ నాడు కాంగ్రెసు వారులే వాటిని విస్మరించడం నాకు బాధాకరంగా ఉన్నది. మనదేశ ప్రతిష్ఠ ఇనుమడించడానికి ఆ ఆదర్శాలే కారణమని ప్రజలు గుర్తుంచుకోవాలి. అందువల్ల గాంధీజీ నిర్దేశించిన మార్గాన్నే అనుసరించడం కాంగ్రెసు వారు అందరి విధి

"మనిశాంతమైన భారత దేశంలో ఎన్నో మతాలవారు ఉన్నారు. ఈ వివిధ మతాలవారిని, వివిధ వర్గాల వారిని సమైక్యంచేసి, సన్నిహితంచేసే సుదృఢమైన బంధాలు ఎన్నో ఉన్నవి. ఈ దృఢమైన బంధాలు ఈ నాడు ఏర్పడినవి కావు. చిరకాలం క్రిందటే ఏర్పడినవి కాని, ఇప్పుడు ప్రజలలో విభేదాలు శల్పించి, చీలికలుదాదాపు కొన్ని కక్షులు ప్రయత్నిస్తున్నవి. ఈ విభేదాలు ప్రబలి చీలికలు ఏర్పడితే అంతిమంగా మనం స్వాతంత్ర్యమే పోగొట్టుకొనవలసిన పరిస్థితి కూడా నెలకొనుతుంది.

"ఇది ప్రపంచమంతటికీ క్లిష్టమైన సమయం. ప్రతిదేశము యుద్ధానికి సన్నద్ధమౌతున్నది. ఈ స్థితిలో మన దేశం రక్షించుకొనడానికి మనంకూడా తగిన చర్యలు జరుపవలసి ఉన్నది. ప్రజలు ఇండోరులపట్ల పరిపూర్ణ విశ్వాసంతో పరస్పరం సహకరించి కృషిచేయడం అన్నదే అది సూత్రం. గాంధీజీ మనకు బోధించినది ఇదే. ఈ విధంగానే స్వాతంత్ర్య సమరంలో అన్ని మతాలవారు కలసి పోరాడారు.

"భయంతో తల వంచుకోకుండ కూడా గాంధీజీ మనకు బోధించారు. భయంవల్ల బలహీనులం కావడం, చివరికి స్వాతంత్ర్యం కూడా పోగొట్టుకొనడం జరుగుతుంది.

"కాశ్మీరు ప్రజల మండి మనం నేర్చుకొనవలసిన విషయం కూడా ఉన్నది. కాశ్మీరులో హిందువులు, మహమ్మదీయులు, సిక్కులు కలసిగట్టి మన సంజెత్రాలుగా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్నారు. వారి ఐక్యతను, స్వాతంత్ర్య పోరాటాన్ని భగ్నపరచడానికి ముస్లింలీగు జాయతులు, ఇప్పటి పాకిస్తాన్ అధినేతలు తీవ్రంగా ప్రయత్నించారు కాని, ముస్లింలీగు ప్రయత్నాలు ప్రచారము కాశ్మీరులో ఫలించ కోలేదు. కాశ్మీరు మన సర్వస్వాలు ప్రధానమైన విషయం ఒకటే. కాశ్మీరుపై దురాక్రమణ జరిపిన పాకిస్తాన్ సైన్యాలు ఇంకా అక్రమంగా అక్కడే ఉన్నవి.

"దాదాపుగా పాకిస్తాన్ విదేశాలలో ఇండియాను విరుద్ధంగా అపత్య ప్రచారం కొనసాగిస్తున్నది. పాకిస్తాన్ అపత్యాలకు అదే ధోరణిలో సమాధానం చెప్పడం ఇండియాకు అగౌరవకరమైన విషయం. ఈ ప్రచారానికి బ్రిటిష్‌వారు తోడ్పడుతున్నారు.

"ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవిస్తే దానివల్ల ఈ ఉభయ దేశాలు విశేషమైన కష్టనష్టాలకు గురికావలసి వస్తుంది. అందువల్ల యుద్ధం రాకుండా చేయడమే ఇండియా విధానమై ఉన్నది. ఈ దృక్పథంతోనే యుద్ధాన్ని బహిష్కరిస్తే ఇండియా, పాకిస్తాన్‌లు మంచిగా ఒక ప్రకటన చేయాలని నేను ప్రతిపాదించాను. కాని లియాకత్ అలీ అట్టి ప్రకటన చేయడానికి నిరాకరించారు. కాశ్మీరుకు ఆ ప్రకటన వర్తించ కూడదని ఆయన వాదన. అనాడు కాశ్మీరుపై తిరిగి దురాక్రమణకు పూనుకొనడానికి ఆయనకు అవకాశం ఉంటుంది.

"పాకిస్తాన్‌లో ఇండియాపై యుద్ధ ప్రచారం, యుద్ధ సన్నాహాలు జరుగుతున్న కారణంగానే మన రక్షణ చర్యలు జరిపాము. యుద్ధం సంభవించిన పక్షాన ఆశాభావం. ఏదైనా యుద్ధం రాకుండా చేయడానికి మనం కృషి చేయగలము.

"ఇండియా, పాకిస్తాన్‌లను తిరిగి ఐక్యం చేయాలని కోరుతూ హిందూ మహాసభ ఇటీవల ఒక తీర్మానం చేసింది. ఇది అసంభవము. ఇట్టి కోరికలు, వర్చలు దేశాన్ని బలహీనం చేయగలవు.

"వివిధ మతాలవారి సామరస్యము, సమైక్యతే కాంగ్రెసు లక్ష్యం. లౌకిక ప్రయోజనాలకాంగ్రెసు వారులే యీ లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరించడం విచారకరంగా ఉన్నది. కాశ్మీరు ప్రజలమండి మనం నేర్చుకోవలసినది ఇదే. జీవాన్మత ప్రచారాన్ని కూడా కాశ్మీరు ప్రజలు వాటించిన విధంగా జీవిస్తున్నారు. కాంగ్రెసుమండి కొందరు వైదొలగడం విచారకరమే అయినప్పటికీ, ఇదేమీ కొత్త విషయంకాదు. పూర్వం కూడా సుభాష్‌బోస్ వంటి జాయతులు కాంగ్రెసును విడిచి పెట్టారు."

ఐరోపాకు అమెరికా సైన్యాలు

వాషింగ్టన్, ఆగస్టు 9: ఐరోపాకు 6 పటాలాలకన్న ఎక్కువ బలాన్ని పంపేందుకు వీలులేదన్న ప్రతిపాదనను అమెరికా ప్రజా ప్రతినిధి సభ నేడు ఓడించింది. అట్టి పరిమితి ఏర్పాటు చేయడం తగ్గ అభిమతం కాదని స్పష్టం చేసింది.

కేసాంగ్ చర్చలు తిరిగి ప్రారంభం

(1-వ పేజీ తరువాయి)

అడ్మిరల్ జాయ్ ప్రత్యుత్తరం

ఈ ఆక్షేపణకు అడ్మిరల్ జాయ్ వెంటనే ప్రత్యుత్తరాన్ని అందజేశారు. మీ ప్రతినిధులు బయలుదేరివస్తున్నట్లు ముందుగా తెలియజేయవలసిన అవసరంవుంది. ఎప్పుడు బయలుదేరుతున్నదీ, ఎట్లా వస్తున్నదీ గూడా తెలియజెప్పాలని మన ఇరుప్రభుత్వాల వారం అంగీకరించి వున్నాము. మీరు ఇప్పుడు పేర్కొన్న సందర్భంలో అట్టి తెలియజెప్పడం ఏమీ జరగలేదు. అందువల్ల తిప్పమీదేగాని మారదికాదు. అదీకాక ఇది కేసాంగ్ ఈశాన్యంగా 35 మైళ్లలో జరిగింది. కమ్యూనిస్టులు తెల్లజెండాను దుర్వినియోగం చేయడం లేదుకదా అన్న అనుమానం మాకు కల్గుతున్నది. ఇక ఇప్పుడు నేను చెప్పదలచుకున్న దేమిటంటే, మీ ప్రతినిధులు బయలు దేరేటప్పుడు, దారి, కాలము, మాకు తెలియజెప్పాలి. అట్లా తెల్పినప్పుడు ఎట్టిదాడులూ జరుగవు. మన ఒప్పందం విధానం అంతేఅని ఆయన ఈ సందేశంలో స్పష్టంచేసారు.

రైల్వేసమ్మె వాయిదా

(1 వ పేజీ తరువాయి)

గారికి వాస్తవ కష్టనష్టపటి లేఖయందలి అంశాలను ప్రభుత్వం వారు విచారిస్తారని చెప్తూ శ్రీ గోపాలస్వామి అయ్యంగారు శ్రీ నరుస్వామిగారికి విడిగా మరి కొంత లేఖ వ్రాశారని గూడా తెలుస్తున్నది.

అ. భా. రైల్వే ఫెడరేషనుకు అనుబంధంగా వున్న 27 యూనియనులలో 20 యూనియనులు సమ్మెకు చేపే దృఢనిశ్చయాన్ని పునరుద్ఘాటించినవని రైల్వే పనివారి ఫెడరేషనుకార్యదర్శి శ్రీ నరుస్వామిగారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

కార్యవర్గ మోదం

బొంబాయి, ఆగస్టు 10: ఇవ్వాళ్ల ఉదయం అఖిలభారత రైల్వేపనివారల ఫెడరేషన్ సమావేశం మళ్ళీ వాల్లు గంటలపాటు జరిగింది. రైల్వే కార్మికుల తీర్మానా విషయమై గౌరవప్రదమైన పరిష్కారం కుదిరేటంతవరకు ప్రభుత్వాన్ని నడిపేదేలేదని తీర్మానించింది.

సమ్మెనోటీసును జారీచేయకుండా ఆపివుంచడాన్ని కూర్చిన తీర్మానాన్ని నమిటి నేడు ఆమోదించింది. దేశం దురాక్రమణకు గురిఅయితే దాని బారినుండి దేశాన్ని కాపాడటానికి ఫెడరేషన్ హృదయపూర్వకంగా పని చేస్తుందని ఈ తీర్మానంలో స్పష్టపరచబడింది.

అదనపు పన్నులు

(1 వ పేజీ తరువాయి)

లో జాతీయ రచనలకు, పణాళికలకు ప్రాధాన్యం వుంటుంది. ప్రజలు ఆంగీకరించేదేమి రాకరించేదేమి ముందుముందు తెలియదు. జాణిజ్యం, పరిశ్రమల అభివృద్ధికి దేశంలో శాంతిభద్రతలు సుస్థిరంగా వుండాలి. విదేశములవారు పెట్టుబడిపెట్టుటకు కొనసాగిన పరిస్థితులు ఏర్పడితేయని సమ్మకంగా చెప్పగలను. పరిశ్రమలు జాతీపరం చేయబడతాయనే భయమును శాంతిభద్రతల విషయంలో వున్న అనుమానాలను తొలగించుటకు విదేశాలలోని మన రాయబారులు ప్రయత్నిస్తూవున్నారు.

ఇటీవల పెట్టుబడి ధనం చేకూరటం కష్టంగా వుంది. ప్రజలు ప్రభుత్వాన్ని సమ్మె డబ్బు ఇవ్వకపోతే పరిశ్రమల వృద్ధికాదు. దేశం బాగుపడదు. ఇతర అధిక ధనం కోసం ఆధార పడటం దేశానికి క్షేమం కాదు.

ఇండియా ప్రభుత్వం విధించిన రక్షణాపన్నులవారు 1900 కోట్లు ఖర్చు అయ్యే ఒక పంచవర్ష ప్రణాళికను తయారుచేశారు. 1400 కోట్ల ఖర్చుకు ఒక విధికను సమర్పించారు.

అందులో మదరాసు ప్రణాళిక విలువ రు. 187 కోట్లు. విదేశాల నుండి అనుకున్నట్లు రు 800 కోట్ల సహాయం లభించిన మదరాసు ప్రభుత్వం కృష్ణా పెన్నారు ప్రాజెక్టుమ కూడా ప్రణాళికలో చేర్చాలని పట్టుపట్టేదరు. డబ్బు లేకనే ఆ ప్రణాళికను ఇప్పుడు చేర్చకుండా వదిలి వేశారు. రు 187 కోట్లు సంపాదించటమే చాలాకష్టంగావుంది. పన్నులు చేయటానికి కూడా ఒక పరిమితి వుంది. బీదవాళ్లకు సంబంధించిన విషయాలను రాష్ట్రాలకు ఇచ్చి ధనవంతుల వ్యవహారాలను కేంద్ర ప్రభుత్వం తమ చేతిలో వుంచుకుంది. సంపత్తిపాలికి 4 కోట్ల చొప్పున పన్నులు వేసి రాబట్టవలసి వుంది. లాండ్ రెవిన్యూ, రిజిస్ట్రేషన్ ఫీజులు మొదలయిన వానిని పెంచి ఏడాదికాగానే చేపడ్డు సంపాదించ వలసివుంది. జరుగబున్న అసెంబ్లీ సమావేశంలో అన్నీ తెలుస్తాయి. గవర్నరుగారు తమప్రసంగంలో ముఖ్యంగా ఈ విషయాన్నే స్పర్శిస్తారు. అసెంబ్లీ దానిని పాక్షికంగా చర్చిస్తారు. కేంద్ర ప్రభుత్వం రు 30 కోట్లు ఇచ్చేందుకు అంగీకరిస్తారని ఆశిస్తూ వున్నాను. ఏదో విధంగా డబ్బు సేకరించి పూర్వపు ప్రజలకు లాభించే పన్నులను నిర్వహించ వలసియున్నది. ఈ సందర్భంలో అత్యావసర పదార్థాలమీద విక్రయములు పన్నుమ మినహాయింపుచుటకు వీలుపడదు. ఇందువల్ల సంవత్సరానికి 6 కోట్లు రు ఏర్పాటులో 30 కోట్లు పోతుంది. సంఘ కార్యదర్శి శ్రీ రామచంద్రన్ అభినందనలు తెలిపారు.

రాజేన్‌బాబు సందేశం

(1-వ పేజీ తరువాయి)

కేంద్రప్రభుత్వము తన చర్య తీసుకోవలసిన ఒక సందేశాన్ని సమర్పించారు. వారి సందేశంలో యిల్లా ఉన్నది: "మహారాజశ్రీ మద్రాసు రాష్ట్ర ముఖ్య మంత్రిగారికి:

"గత జూన్ నెలలో నా సందేశమును మీకు పంపియుంటిని. జూన్ 16 నుండి ఆగస్టు 8 వ తేదీవరకు ఆంధ్ర ఆనందయాత్రి తిరిగిన గ్రామముల లోను, పట్టణములలోను జరుపబడిన పౌరసభలలోను ప్రత్యేక స్త్రీల సభలలోను ఆమోదింపబడిన తీర్మానములు కూడా మీకు పంపబడినవి. నా సందేశమునుగూర్చి గాని, ఆయా తీర్మానములను గూర్చి తమయొక్క గాని, పక్షాన్నుయొక్క గాని అభిప్రాయము ఇంతవరకు వెల్లడిగాలేదు. మిమ్మల్ని ముఖ్యముగా కోరునదేమనగా.

(1) నా సందేశములో తెలుపబడినట్లు ఆంధ్రరాష్ట్రమును సత్వరముగా స్థాపింతుమని అసందిగ్ధముగా కేంద్ర సర్కారు ప్రకటించవలెను. (2) 1949 లో ఈ రాష్ట్రంలో ఏర్పరుపబడిన విధిజన సంఘంవారు చేసినచర్యలలో స్థంభన కలిగినపుడు తేలిన వివాదాంశములను పరిష్కరించుటకు నిష్పాక్షికమైన పంచాయితీని చేయవలెను. (3) అట్టి బరు రెండవ తేదీలోపల ఆంధ్రరాష్ట్రమును స్థాపించవలెను.

ఇట్లు చేయనిఎడల నా సందేశములలో తెలుపబడినట్లు పత్యాగ్రహము తప్ప నాకు గత్యంతరము కనుపడుటలేదు. నాకున్నదే ఉత్తరములను బట్టి వారు తెలిపే సహకారాలు బట్టి చూడగా నా సత్యాగ్రహ ఫలితము గానీ, నాని సహకారముగానీ వివిధ రూపములు త్రత్యక్షమవ్వగలవు అరంభిమ్మనుని తోచుచున్నది. కొందరు తమ అధికార పదవులకు రాజీనామా నివ్వవచ్చును. కొందరు పన్ను నిరాకరణ చేయవచ్చును. కొందరు కరెన్సీ బహిష్కరణ చేయవచ్చును. ఇట్టి పరిణామములు కలుగకుండు కలుదని మీ కున్నమీ ద్వారా కేంద్రప్రభుత్వమును కున్ను భాగ్యమును తాత్కాలికంగా తోచినది. మా ఉద్యమము జయమందుటకై మీరు తగిన పథకము చేయగలరని ఆశించుచున్నాను."

ముఖ్యమంత్రి కురూర స్వామి రాజాగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపట్ల తమ పాలుభూతిని వెల్లడించి పట్టున్నారు. తాము సూచిస్తే సూచుపాత్రేగాక 150 పాళ్లుసూడా ఆంధ్రరాష్ట్ర నిర్మాణము సు కొ రు చు న్నా మని, ఆ ఉద్దేశ్యంతో నే 1949 డిసెంబరులో విభజనసంఘ కార్యకలాపాన్ని సత్వరముగా ముగింపచేసినామనీ, ఇక చర్యగా కొనవలసిన బాధ్యత కేంద్రప్రభుత్వానిదేనని, తాము చేయగల్గిందేమీ లేదనీ, వారు మధ్యవర్తి సంఘాన్ని నేసి వివాద విషయాలను పరిష్కరింప వచ్చునని తెలిపినటాల స్వామి సీతారాంగారు తెలుపుచున్నారు. తమకు సమర్పించిన విజ్ఞప్తిని ఢిల్లీ ప్రభుత్వానికి పంపిస్తామనిగూడా చెప్పారట.

డా॥ రాజేంద్రప్రసాద్‌గారి సలహా

భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్రప్రసాద్ గారు స్వామి సీతారాంగారి సందేశానికి సమాధానంగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపట్ల తమకెంతరికీ సానుభూతి ఉన్నదనీ, తామీ విషయమై ప్రధానమంత్రితో గూడా చర్చించామనీ, ఆయా ప్రాంతీయ ప్రజల్లో ఉన్న ప్రాతికూల్యాన్ని తగ్గింపచేయడానికి ప్రచారం అవసరమనీ, ప్రాయోపవేశాన్ని ప్రస్తుతం విరమించడం మంచిదనిన్నీ వ్యక్తిగతంగా లైనవారిని అనుకూలంగా త్రిప్పడం మంచిదనిన్నీ తెలిపారని తెలుస్తోంది.

ఆంధ్రాంధియాత్ర మండలిలో ఒక రైతు చేతి చలపతిరావుగారు రాయలసీమలో జరిపిన పదిరోజులు తిరిగామనీ, రాయలసీమ వాసులంతా ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపట్ల ఎంతో సుముఖులై, ఆత్రులై ఉన్నారనీ, జరిగిన సభ లన్నిటిలో రాష్ట్ర నిర్మాణం కంటే పేదరికాలు తీర్మానించారనీ చెప్పారు. టి. కె. రామలింగారెడ్డి గారు రాయలసీమ మహాసభ అనబడే సంస్థ ఏ కొద్దిమంది వ్యక్తులలో ప్రాతినిధ్యం వహించినది గాని ప్రజాసంస్థ గాదనీ, రాయలసీమ ప్రజలంతా ప్రజల భాషలో జరిగే ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నే కోరుతున్నారని చెబుతున్నారు. రాయలసీమవాసులు రాష్ట్ర నిర్మాణానికి అలసటి పోతున్నారన్నారు. స్వామి సీతారాంగారు నిన్న ప్రకాశంపంతులుగారిని గూడా సూశారు. తమ మండలికి ఏ పార్టీతో ముడిలేదనీ, సర్వోదయ సమాజ సిద్ధాంతాలే తమకు ఆదర్శమనీ చలపతిరావుగారు చెప్పారు.

స్వామిజీ ప్రస్తుత కార్యక్రమం ప్రకారం శ్రీపురాణి బయలుదేరి చిత్తూరు వెడుతున్నారు. అక్కడ నుంచి తిరుపతి జిల్లా 15 వ తేదీన స్వామివారి ప్రసాదం స్వీకరించినాక్కూడ రోజులు వారి సన్నిధిన నిరశనవ్రతం చేస్తారు. తర్వాత తమతో సానుభూతిగా నిరశనవ్రతం పాటిస్తామన్న చాగలమర్రి పౌరులనిమిత్తం చాగల మర్రిలో నాల్గురోజులు నిరశనవ్రతం చేస్తారట. తర్వాత మహాసంకీర్తనతో దర్శనం చేసుకొని తమ సరువులైన దేశభక్తుని గృహంలో మూడురోజులు ఉంటారు తర్వాత విషయక్రమంలో నిరశనవ్రతం పాటిస్తారు.

పాకిస్తాన్‌లో బ్రిటిష్ మాజీసైనికోద్యోగులు

అట్లీ ప్రకటనపై పార్లమెంటులో ప్రశ్నలు; నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: సర్ క్లాడ్ ఆకిన్లెక్ జనరల్ గ్రేసేలు ఈ సంధ్యా పాకిస్తానుకు సాగించిన రాకపోకల గురించి బ్రిటిష్ ప్రధానమంత్రి సువిదేశాంగ కార్యాలయానికి కొన్ని సందేశాలు పంపడం, దానిమీద నేను అయనకు ఒక లేఖవ్రాయడం జరిగింది. ఈ ఇద్దరూ కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌ను బాహాటంగా బలపరుస్తున్నారన్నమాట నిజమే నా అని అడిగితే, అందుకు నేను సమాధానం ఇవ్వజాలనన్న ఏమంటే. ఈ విషయాన్ని పెల్లడించడం ప్రజాక్షేమ

దక్షిణ రైల్వే సవరణ

గాయపురం రైల్వే స్టేషను డిపో దగ్గర శాలీ గోనెలను కొనుటకు టెండర్లు

81-7-51 తేదీన ప్రకటింపబడిన టెండరుపోటీసులో 5-వ పేరా.

పూర్తిచేసిన టెండర్లుతీసుకొనుటకు ఆఖరు తేదీ లోగడ ప్రకటించిన 16-8-51 తేదీ గాక 30-8-51 తేదీ సాయంత్రము 3 గంటలకు అని తెలుసుకొనవలెను.

నూపరింటెండెంటు

(డైరెక్టు ఇయిన్ పబ్లిసిటీ)

మద్రాసు మీడ్ స్టేషన్ బిల్డింగ్స్, 2-8-51. మద్రాసు 2.

కావలెను

అనకాపల్లి మ్యునిసిపాలిటీ అనకాపల్లి

ఈ దిగువ పుద్యోగములకు అర్హతగల అభ్యర్థులనుండి తే 20-8-51 న జరుగు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు జాబితాలు మజూరు, కులము విద్యార్హతలు తెలియపరచవలెను.

(1) సైన్సు వి. యిడి. పోస్టులు-2 రూ. 75-5-145.

(2) ఒక లెక్కల వి. యిడి. రూ. 75-5-145.

(3) కొయ్యపనిలో క్రాఫు ఇన్ స్ట్రక్టరు. రూ. 60-2-80.

(4) ఇద్దరు పీడకులు (లెయిసెన్సు ఇన్స్ట్రక్టర్లు రూ. 50-2-70-కి 4-95.

వి. యిడి. అర్హతలు లేని, సైన్సు, లెక్కలు, గ్రాడ్యుయేట్లుకూడ దరఖాస్తులు పంపగలరు. వారి జీతము రూ. 55/-.

షరతు: రూ 10 ప్రకారం కరువు భత్యమును యివ్వబడును.

(సం) యస్. సీతారామయ్య, కమీషనరు.



తనకు ప్రియమైన పత్రికలో తెలుపుకొన్నట్లు "అరుణా" వలన ఉపకారమొందుచున్నటులు తదిని చానిని సేవింపదలచుచున్నది.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
మద్రాసు

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంతో అధికంగా చక్కెరపోవుటం అతిమూత్ర వ్యాధి అంటారు. ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధి అంటే దీని పీడించినవారుల రోజు కొరోజు మృత్యువుకు అసన్నమవుతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇంజెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్ జెక్షన్లు గుణము పున్నంతకాలంమాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈ జబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రంబయలు వెడలటము. దురద మొదలైనవి. ఈవ్యాధి ముదిరితే రాజవుండు, తరువులు, కంటి పొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ధారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేలకు వేలమంది మృత్యు ముఖంనుండి బయట పడ్డారు. దీన్ని వాడితే రెండవ లేకమూడవ రోజునుండే, మూత్రంలో చక్కెరతగ్గించి అత్యధిక మూత్రం కూడ నివారిస్తుంది. మూడురోజుల తరువాత మీకుబాగా తేలియస్తుంది. దీనికి వయస్సులేదు ఇన్ జెక్షన్లు అవసరంలేదు. ఇంగ్లీషులో వివరములు గలకరపత్రాలు కావలె వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0

ప్యాకింగు, పోస్టేజి ఉచితము.

వీనస్ రీసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. E87, కలకత్తా (A P.)

రాష్ట్రేతర ప్రాంతాలకు పలకల ఎగుమతి

అమ్మకం పన్ను వుండదని ఆర్థికమంత్రి ప్రకటన

మార్కాపురం: ఆగస్టు 6: ఆర్థిక శాఖామంత్రి లెజవాడ గోపాలరెడ్డిగారు యిక్కడకు విచ్చి మధ్యాహ్నం వచ్చి మున్సుందుగా బి. ఎస్. సిపానీ వారి పలకల కార్ఖానాను సందర్శించారు. కామాటాకీసులో ఏర్పాటైనతొలి కాలేజీ విద్యార్థులు పథకము ప్రారంభించారు. టాకీసు యజమాని ఎస్. నవ ముఖగారు మంత్రిగారికి పూలదండలు వేశారు. సి. హెచ్. వి. రాఘవయ్య, అసిస్టెంటు గార్ల ప్రార్థనాంతరం, గ్రామస్థుల కష్టాలను వర్ణిస్తూ పాలుట్ల సుబ్బారావుగారు పద్యాలు చదివారు. తొలుతగా గ్రామోద్యోగుల సంఘం తరపున మోటకట్ల నారాయణరెడ్డిగారు మంత్రిగారికి వినతిపత్రం సమర్పించారు. గ్రామోద్యోగుల జీతభత్యాలను పెంచుట అవసరమేనని, అవకాశం మేరకొని పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా వున్నదని మంత్రిగారు సమాధానమిచ్చారు. గ్రామోద్యోగులు జీతం కోసమే వుద్యోగం చేస్తున్నట్లు కాక, తమతమ గ్రామాలకు తమ్మన్న ఒక గౌరవంగా వారు ఎంచాలని చెప్పి, రాబోయే ఎన్నికలలో పరిణతుల ఓటర్లే పాల్గొనేటట్లు చూడవలసిన బాధ్యత కూడా యీ గ్రామోద్యోగులపైనే వున్నదన్నారు.

పలకలు, బలపాల కార్మికులతరఫున సి. హెచ్. వి. రాఘవయ్యగారు, తయారీదారుల తరఫున సి. వి. చెన్నయ్య గారు, ఎం. కె. కృష్ణ మున్నగువారు మంత్రిగారికి వినతి పత్రాలు అందచేశారు. జవాబు ఎం. ఏ. అజుమల్ బేగ్ గారు యీ పట్టణంలో హిందూ ముస్లిం మృత్యుకేసు తూర్చి శాంతిభద్రతలలో కీలకపాత్ర వహించిన పద్యాలు అందివారు. జిల్లా కాంగ్రెసు వారు యమదుధు సి. కోటయ్యగారు ప్రభుత్వం తీర్చవలసిన గిడ్డు సమస్యలను గూర్చి ప్రసంగించారు.

పలకలరాయిని తెక్కుట పలజరు యీయ మనిందిగా వెంకటగిరి రాజా గారితో సంప్రదించగలమని, పలకల కార్మికుల గృహనిర్మాణాలను ఏర్పాటును గూర్చి తీర్పులకథ కాళాధికారులకు నివేదించుని, రాష్ట్రం వలు వలు వున్న ప్రదేశాలకు ఎగుమతి అయ్యే పలకలు, బలపాలకు అమ్మకం పన్ను వెల్లించవలసిన అవసరం లేదనీ, పలకల తయారీ ప్రక్రియకు విద్యుచ్ఛక్తి విని యోగించు తయారీదారులకు పూర్తి అయి విద్యుత్ సరఫరా రాయలసీమ కంటికి లభ్యమైనప్పుడు సౌకర్యపడు తుందనీ మంత్రిగారు తమ సమాధానాలలో తెలిపారు. మద్యపాన నిషేధం, బాలుర జీవ్డీలు, హిందూముస్లిం సఖ్యత తమ గూర్చి ప్రసంగించి మీదట రాజోలు ఎన్నికలకు గూర్చి చెప్తూ వెనుకటి మాదిరి కాంగ్రెసు యిప్పుడు పోటీకి సమీప గ్రామాలలో పే "బాలింగ్ బాక్సులు" ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పాత పచ్చిన కారణంగా మంచాయతీ పార్టీ వారు ఏర్పాటుచేసిన బహిరంగ సభ జరుగ నందుకు కేవ్యాధారపుగారు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ, పంచాయతీ అధ్యక్షుడు శారీరక లైన మనుగు కాలము, కమిటీతుగ కేంద్రాల స్థాపన విషయాలు యీ సభలో నే మంత్రిగారికి తెలియచేశారు.

గోపాలరెడ్డిగారి పంట తర్వాతలు జిల్లా కలెక్టరు మార్గదర్శకులు. పి. రంగారెడ్డి, ఎం. పి, నివర్తి వెంకట సుబ్బయ్య ఎం. ఎల్. ఎ., కోటయ్య నాయుడు గారు కూడా వచ్చారు. పట్టణ కాంగ్రెసు సభ్యులు మంత్రిగారి గౌరవార్థం విన్న కార్తి విందు చేశారు. (స్వ. వి.)

పరాయి పోలీసుదళాలు

స్వస్థానాలకు పంపివేసే యోచన

హైదరాబాదు, ఆగస్టు 9: కేంద్ర ప్రభుత్వం కోరిక పైన సంస్థాన పోలీసు బలగాలకు తోడుగా అరువు పంపియుండిన తమ తమ పాయుధ పోలీసు దళాలను ఇండియా పంపి వేయవలసిందిగా కొన్ని రాష్ట్రాలు కోరిన కోరికను గురించి హైదరాబాదు ప్రభుత్వం వారు అలా చిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలో సంస్థాన ముఖ్య మంత్రి వల్లాడిగారు నేటిదినం నగరం మంత్రి యం. కె మాత్రి గారితోనూ, పోలీసు ఇన్ స్పెక్టర్ జనరల్ పోనప్ప గారితో మా గోష్ఠిజరిపారు.

అయితే రాష్ట్రాల బలగాలను పంపించివేయడానికి వీలుగా సంస్థాన ప్రభుత్వంవారు స్థానికంగా కొన్ని పాయుధ పోలీసుదళాలను ఏర్పాటు చేయనున్నట్లు తోస్తున్నది.

డిసెంబరు 2 వ వారంలో జనరల్ ఎన్నికలు

హైదరాబాదు, ఆగస్టు 9. హైదరాబాదు సంస్థానంలో జనరల్ ఎన్నికలు ఇదివరకు కనుకొన్నట్లు సంబరు 1 వ వారంలో కాక డిసెంబరు 2 వ వారంలో ప్రారంభమవుతాయి జనవరి 26 లోపున పూర్తి గావాలని ఇండియా ప్రభుత్వంనుంచి ఎన్నికల ప్రధానోద్యోగి శ్రీ వి. కృష్ణస్వామి అయ్యంగారికి ఉత్తరవు వచ్చింది. అసలైన తేదీయింకా నిర్ధారణ కాలేదు. గాని పోలింగు 10 వ తేదీనాడు ప్రారంభిస్తుకావచ్చునని అనుకొంటున్నారు. జనవరి 24 కల్లా ఎన్నికలు పూర్తి అయి పోతాయి.

కేంద్ర పెట్టుబళ్లలో నిజాం 35 కోట్లు

సంస్థాన ప్రభుత్వానికి అప్పుపెట్టడానికి సమ్మతి

సికింద్రాబాదు, ఆగస్టు 9: హైదరాబాదు రాజప్రముఖులు నిజాంగారు 35 కోట్ల రూపాయలకు పైగా ఇండియా ప్రభుత్వంవారి పెట్టుబళ్ళలో పెట్టియున్నట్లు ఇవాళ ఇక్కడి తెలిసింది.

ఆయన ఉద్దేశించిన కొన్ని అభివృద్ధి కార్యప్రణాళికలకై ఈమొత్తం నుంచి సంస్థాన ప్రభుత్వానికి అప్పు పెట్టడానికి ఇండియా ప్రభుత్వంవారు సమ్మతించినట్లు కూడా తెలిసింది.

పరంగల్లులో సారస్వత తోపన్యాసాలు

నేడు ఉదయం ప్రారంభమైన ఓరుగల్లు ఆంధ్రసారస్వత సమితి సభ్యులు వార్షిక మహాసభలలో రాజాపు మాటికి పైగా సారస్వత విజ్ఞానము, తుందరాది పాయలు పాల్గొన్నారు. కంద్ర పురి మదధ్యక్షులు శ్రీ పర్వా పంత పేశ్వర రావుగారు అధ్యక్షత వహించివచ్చారు. ఈ పథకు ఆంధ్ర పీఠ మిమ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు సందేశము లంపివారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజి శాఖ డైరెక్టర్ పుట్టపర్తి శ్రీ నివాసాచార్యులు, దేవులపల్లి రామానుజరావు గార్లున్ను, పులిజాల హనుమంతరావు కవిమహాశయ్ చిత్యోవాధ్యాయ రావు, నండూరు పార్థసారథిగారు (డివిజనల్ మ్యాజిస్ట్రేట్ కమ్ స్పెక్టర్) పోరూ ఆకొటస్వామిగుప్త, శ్రీ దాశరథి, సత్యనారాయణమూర్తి. (విద్యాశాఖ సూపర్నెంటు) యం. రామప్ప (మున్సిపల్ కమిషనర్ కి కి ద్రాబాద్) కవివాద ఉండితి లక్ష్మీ పతి పింతోపాధ్యాయులు (ఉపన్యాసకులు) రంగాచార్యులు గార్లున్ను, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి, అ వ నూ యూ జేవి ప్రభృతులున్ను విచ్చేశారు. టి. యస్. యూ త్రి, ఉదయరాజ రాజేశ్వర రావు, మాయాగ్రీకాధారి, యూం. యస్. రాజలింగం, కోదాట వారాయణరావు తదితర పుర ప్రముఖులు విచ్చేశారు.

పుట్టపర్తి శ్రీ నివాసాచార్యులు గారు, తమ ఉపన్యాసంలో, పురాణ గ్రంథములు, కావ్య, శిల్పక శాస్త్రపదల పరిశీలన, అవుల్లో డివాదాలించి, ఆయా కాలములనాటి పాంపక్రమిక దీప్తిని తెలిగి జాతిలో పుజ్వలింపజేసి వప్పజే మాతృదేశ ప్రేమతో బాటు మాతృభాషా సంస్కృతులపట్ల ప్రేమ, తద్వారా జాతీయోపురుద్ధీకరణకు పూర్తి అవకాశం లభింపవలదని, హితాత్మ్య గ్రంథములద్వారా మనజేయి చేసున్న త్యాన్ని సంస్కృతిని తెలుపు కొనే దుర్గతినుండి మేల్కొనుటకు కేవల పురాణసంస్కృతిని, శిల్ప, వాక్య కళలను ఆరాధించు టే ఆధారమని చెప్పారు. అనేక శిథిల శిల్పాలను అలాగే ఓరుగల్లు సహస్రస్తంభ దేవాలయ పునరుద్ధరణకై చేయబడే ఆలోచనలు త్వరలో జే సఫలమగునని ఆశించారు. పూర్వశిల్పములు, కాసుకులు పరిశోధనలను, మూసవులకు నైపుణ్యం తద్వారా అంతర్జాతీయ ఏర్పడే సభి అయిన భావనాపటిమ ఏర్పడుతుందనీ కావ్యకళాశక్తి బుద్ధి నైపుణ్యాలకు బోధించేస్తుందనీ, వారు తమ ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ యం. రామప్పగారు మాట్లాడుతూ జ్యోతిష శాస్త్ర ప్రశంస చేశారు. ఆ శాస్త్రములో పంచకాంగములను బోర్డుపైవ్రాసి చూపివారు. ఇంతటితో ప్రథమదిన కార్యక్రమం పూర్తి అయింది.

నేటి మధ్యాహ్నం శ్రీమతి అవ మూయాదేవి అధ్యక్షతన మహిళా సమావేశము జరిగినది.

సాయంకాలం జరిగిన సభా సమావేశంలో కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి క్రిందివిధంగా మాట్లాడారు

"నేడు లోకంలో విద్యా విధానాన్ని అమలు పరచేవారు ఇక్కడి వాగరకతి, పరిజ్ఞానం కలవారు కారు. పాశ్చాత్యుల పద్ధతి సాధారణంగానే నిసంబంధి మైనదిగా బడిన మన విద్యావిధానం. మేధాశక్తి సంపన్నులను సృష్టించ లేకున్నది జ్ఞానాన్ని ప్రసాదించ లేని విద్య ఉపయోగం ఏమిటి? పూర్వం ప్రత్యేక శాస్త్ర నిపుణత గలవారుండేవారు. ఒకడు ఒక శాస్త్రంలో ప్రవీణులైతే మరొకరు మరో శాస్త్రంలో విద్వాంసులుగా ఉండేవారు. ఇందువలన ప్రతి శాస్త్రము పోషింపబడి మేధాశక్తివలన వినూత్నం గా విలసిల్లేది. మనభాష వ్యర్థమైనది, స్వరూపం పోయి. మనభాష బోధనాపద్ధతి కూడా పోతే. సంస్కృతంలోని శబ్దములను తెనుగు లోనికి విడమర్చి చెప్పగల్గుటలోని సులభం ఇంగ్లీషునుండి తెలిగించుటలో లేదు. జల శక్తిని అందుకున్న పర్యాయతిద్రి పదాలకు చివర "జ" అను విభక్తి రమ చేర్చి, ఆయా శబ్దములన్నింటికి కలిపి మన భాషార్థమును ఒకశబ్దం "తామరపుష్పం" అని సుబోధకం గావించగలము.

భాషలో నిజత పంపాదించడానికి మాలికారకములు కల్పించి తెలిసికొంటే, నేర్చుకొంటే 'అభిజ్ఞ' ఏర్పడుతుంది. "శతజ్ఞోపి పండితః" అన్నారు పూర్వులు. అంటే భాషయొక్క స్వరూపస్వభావాలను తెలుసుకొంటే చాలు అని అర్థం. కాళిదాసు మేఘసందేశ కావ్యములోని "కశ్చిత్కాంతా విరహగురుణా" అనుచక్కని శ్లోకానికిగల పలు శాస్త్రముల మాలికత్వం సుబోధకమయ్యే విధంగా శాస్త్రాన్వయించి చెప్పగల్గు ప్రతి యే దూ ఆగస్టు 15వ తేదీని జాతీయ పతాకాలను అమ్ముమా పతాక దినము జరుపుచున్నారు. ఈ విధముగా వసూలయ్యే డబ్బు రోగులు, బీదలసహాయార్థము వ్యయమగు చున్నది. ఈ సంవత్సరం పతాకములు కనివారం 11వ తేదీనుండి 15వ తేదీ వరకు అమ్మబడును. పతాకమునకు ఒక నిర్ణీతమైన వెలలేదు. ప్రజలు యిష్టం వచ్చినంత యివ్వవచ్చును. పురజనులు ఉదారముగా డబ్బుయిచ్చి పతాకములను కొని వాటిని స్వాతంత్ర్య దినమున ధరించవచ్చును.

శ్రీ సైన్యం, మిసెస్ రాజ్యశ్రీ, అనంతరామశాస్త్రి శ్రీమతి మంజుభాషిని, మాధవమీనన్ సతి, శ్రీ పదన సూపర్నెంటు, మదరాసు కార్పొరేషను, డా॥ ముత్తులక్ష్మిరెడ్డి శ్రీయం యస్. వెంకట్రామన్ ఆర్ యస్, చిప్పా శాంబరం ఆర్. వి. ఏ యస్. మిసెస్ యం. విశ్వనాథ్ మొదలగు వ్యక్తులు సంస్థల వారు పరిగణించుటమా జాతీయ పతాకములను అమ్ముతారు.

పండితులు మున్సీల జీతాలు

మదరాసు, ఆగస్టు 9: ప్రభుత్వ కళాశాలల్లో (1), (2), (3) గ్రేడులలో పని చేస్తూవున్న పండితులను మున్సీలను ఇకముందు అయా భాషల్లో అసిస్టెంటు లెక్చరర్లుగా పరిగణించవలెనని ప్రభుత్వంవారు నిర్ణయించారు.

గ్రేడు (1) అసిస్టెంటు లెక్చరర్లు ఇకముందు ఇతర అసిస్టెంటు లెక్చరర్ల వలెనే రు 150-5-200-10-250 లు యల్. టి. అయిన వారికి అదనంగా రు 5/-లు ఇవ్వవలెనని పుత్తర్వు చేశారు.

గ్రేడు (2) వ అసిస్టెంటు లెక్చరర్లకు రు 80-5-120-10-170 లు గ్రేడు (3) వారికి రు. 70-5-180 లు జీతంగా నిర్ణయించారు. ఈ పుత్తర్వులు 1951 ఆగస్టు 4 నుంచి అమల్లోకి వచ్చాయి.

తెనాలి పెదపాలెం బస్సుకు ప్రమాదం

ఒకనిమరణం 8 మందికి గాయాలు

తెనాలి, ఆగస్టు 10: ఇక్కడి నుంచి 30 మంది ప్రయాణికులతో పెదపాలెం వెడుతూ బస్సు, నిన్న మధ్యాహ్నం 2-30 గంటల వేళ నంది నెలుగు తుగ్గిరాలమధ్య చింతల పూడి గ్రామంవద్ద ఘోర ప్రమాదానికి గురైంది. డ్రైవరు అరుపులిప్పి బస్సు తూర్పు కాలువలో పడిపోయింది. పెదపాలెం వాస్తవ్యుడు షేక్ మహబూబ్ సెంటు కె సురణించాడు. 8 మంది గాయపడ్డారు. వీరిలో యిద్దరి పరిస్థితి ప్రమాదంగా ఉన్నది. బస్సులోని స్త్రీలు పిల్లలు క్షేమంగా ఉన్నారు.

ఈ బస్సు ప్రమాదం వార్త తెలియగానే జిల్లా పోలీసు సూపరింటెండెంటు, అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, సబ్ అసిస్టెంటు సర్జన్ యక్కడినుంచి ప్రమాదం జరిగిన చోటికి బయల్దేరి, గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్పించారు

పెదపాలెం కొమరవల్లుడు పుత్తుంబాక శ్రీరాములుగారు ఆస్పత్రిలో గాయపడిన వారిని సందర్శించారు. మృతిచెందిన షేక్ మహబూబ్ గారి కుటుంబానికి తమ సానుభూతి తెలిపాము. (స్వ. వి.)

కడప మైదుకూరు బస్సుకు ప్రమాదం

ఒకనిమరణం

కడప, ఆగస్టు 9: కడప నైదుకూరు రోడ్డుమీద (120/3 నైలు రాయిబద్దు) నిన్న ప్రయాణికుల బస్సు ఒకటి తీగెన్న కారణంచేత, వాగన్న అనువనిదు పంటకే మరణించారు. బస్సు డ్రైవరు కేవున్నాడు, కోనపెంట పోలీసు పబ్లిక్ ఇన్ స్పెక్టరు సయ్యద్ రసూల్ పాషాగారు అక్కడకు చేశారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది. (స్వ. వి.)

రాష్ట్రక్షేమ నిధి

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మదరాసు, ఆగస్టు 9: మద్రాసు రాష్ట్రక్షేమనిధి సుప్రజాంచి ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారు యీ విధంగా విన్నవిస్తున్నారు. "ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యదినమును పవిత్రదినముగా భారతీయులందరు పరిగణించుచున్నారు. మదరాసు రాష్ట్రంలోని కొరగులకు బీదలకు సహాయపడటానికి రాష్ట్రక్షేమనిధివారు ఆనాడు పతాకములను అమ్మి డబ్బును సేకరింపనెంచి యున్నారు. ఈ నిధి మూలాన ప్రజోపయోగకార్యములు జరుగుచుండే విషయము నేను చెప్పనవసరము లేదు. పరోపకార కార్యములకు గాను శక్తికొలది విరాళములిచ్చి సహాయపడుటకు స్వాతంత్ర్య దినము చాలా తగిన సందర్భమై యున్నది. ఎదోకొంత డబ్బులో పతాకములు కొనడం ఎవరికీ భారమనిపించదు. ప్రతివారు ఆ పని సులభముగా చేయవచ్చు. ప్రజలందరు పతాక దినము జయప్రదం గావించుటకు తోడ్పడవలెనని కోరుచున్నాను."

రాష్ట్ర క్షేమనిధివారి ఏర్పాట్లు

మదరాసు రాష్ట్ర క్షేమనిధివారు విధి పతాకాలు ఆగస్టు 15వ తేదీని జాతీయ పతాకాలను అమ్ముమా పతాక దినము జరుపుచున్నారు. ఈ విధముగా వసూలయ్యే డబ్బు రోగులు, బీదలసహాయార్థము వ్యయమగు చున్నది. ఈ సంవత్సరం పతాకములు కనివారం 11వ తేదీనుండి 15వ తేదీ వరకు అమ్మబడును. పతాకమునకు ఒక నిర్ణీతమైన వెలలేదు. ప్రజలు యిష్టం వచ్చినంత యివ్వవచ్చును. పురజనులు ఉదారముగా డబ్బుయిచ్చి పతాకములను కొని వాటిని స్వాతంత్ర్య దినమున ధరించవచ్చును.

క్రీడారంగం

పెర్సిడెన్సీ ఫుట్‌బాల్ ఫైనల్

మదరాసు, ఆగస్టు 10: ప్రెసిడెన్సీ ఫుట్ బాల్ టూర్నమెంటు పంచు ఫైనలువందు నిన్న సాయంకాలం లెంగుళూరు టిమ్స్ మిల్సా జట్టూ, మధుర జిల్లా ఫుట్ బాల్ సంఘం జట్టును 2-0 గోలులతో ఓడించాయి.

ఇంటర్ కాలేజీ టెన్నిస్ లీగు

ఇంటర్ కాలేజి టెన్నిస్ లీగ్ పోటీలయందు గురువారం సాయంకాలం జరిగిన ఆటల ఫలితాల్లో వున్నాయి: ఇంజనీరింగు కాలేజి, కాలేజి కాలేజిని 6-0 ఆటలతో ఓడించింది. మద్రాసు మెడికల్ కాలేజి, ఆర్ట్సు కాలేజిని 6-0 ఆటలతో ఓడించింది. విజ్ఞానవర్ధక కాలేజి, క్రిస్టియన్ కాలేజిని 2-1 ఆటలతోను, లా కాలేజి, పచ్చయప్ప కాలేజిని 6-0 ఆటలతోను, ఓడించాయి. ఆగస్టు 8 సోమవారంనాడు ఇంజనీరింగు కాలేజి, ఇండియన్ మెడికల్ కాలేజిని 6-0 ఆటలతో ఓడించింది.

గుంటూరులో క్రికెటుపోటీ

గుంటూరు, ఆగస్టు 9: ఇక్కడి రిజర్వుపోలీసు ఆట స్థలంలో నుంటూరు హిందూ కాలేజి జట్టువారు, గుంటూరు క్రికెటేమన్ క్లబ్బుజట్టువారు మధ్య క్రికెటుపోటీ జరిగింది. అందులో క్రికెటేమన్ క్లబ్బువారు 62 పరుగుల ఆధిక్యంతో గెలుపొందారు. పోటీల వివరాలు:- క్రికెటేమన్ క్లబ్బువారు 9 వికెట్లకు 128 పరుగులుచేసి తమం ఇన్నింగ్సు పూర్తి అయినట్లు ప్రకటించారు. ఇందులో సుబ్బారావు 44, వై ఆర్ పి. 17, బుచ్చిరామయ్య 12 పరుగులు చేశారు. హిందూ కాలేజీ వారు మొత్తం 66 పరుగులు చేసి అందరు అవుటయినారు

రేడియో

ఆగస్టు 12 ఆదివారం

మొ ద టి వా డి

ఉం 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (బి) వరి 7-20 మద్రాసు (ఎ) వరి 7 ఉదయ రాగ

మ: 1 మద్రాసు వరి 1-30 ఆంగ్లమున వార్త 1-40 హిందీలో వార్త 1-50 తెలుగున వార్త కర్నాటకపట్టు సర్వజ్ఞాన ఏడిత శాస్త్రేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి మరియు ఎం.యస్.సుబ్బులక్ష్మి శ్రీ శివంగంగుల ప్రవచనం తరువాత సంగీత విభావరి కలదు.

సాం: 5 30 సూకల సర్వజనాయుల 6 ఆంగ్లమున వార్త 6 10 సినిమా ప్రకటనలు-వాతావరణము 6 20 గీతమంజరి (బి) ఎం ఎస్. రామారావు 6-30 గ్రామసీమల కార్యక్రమము స్వప్నమందిరి గీతకారత, 7 తెలుగునవార్త 7-15 గ్రామసీమల కార్యక్రమము స్వప్నసుందరి రెండవ భాగం 7-30 సూకల సర్వజనాయుల 7 45 పనిపాటల్లేని కాలంలో వినోదమని వారుచేసిన కోలాటం (నవరంగం కంచి చినవెంకట్రావు. 8 ధ్వనిలో వెంకటస్వామినాయుడు వయోలిన్ మా రెడ్డి శేషమాచార్యులు వయోలిన్ శేషాంక్ మెంకబాలా మృదంగం 9 ఆంగ్లమున వార్త 9-15 కోకిల కోరినపాటలు (బి) 9 30 మంగళం

ను (డా ము (ఎ)

ఉం 7 స్వాగతము 7-30 ఉదయగానము (బి) 8 ఆంగ్లమున వార్త

మ: 1 వార్త కోయిత్ 1 మహాదేవన ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రా వారు 1-30 ఆంగ్లమున వార్త 1 40 హిందీలోవార్త 1-50 పిల్లలకోసం (బి) చిందామణి. నీతగాంధి. జుమీలాలు, 2-10 గానమంజరి (బి) యువకవాణి కర్నాటక సంగీతంపై ఎం. కమలాదేవి వరద రామస్వామి. పైకం వరవ్యక్తి టి. మూర్తిమహారి 2-30 వెంకటి తమిళగీతికాగానవ్రము. తరువాతనుంచి. 3.0 రాత్రి ఆకాశవాణి 4 అంత్య విభవము సంగీతాలాపన రూపకము. 4 15 కవ్వడిమనిక జానపద. 4-30 పాశ్చాత్య సంగీతము (బి)

సాం: 5-30 ఎం. ఎం ముక్తి. 6 ఆంగ్లమున వార్త 6-10 సినిమా ప్రకటనలు వాతావరణము 6-20 ఎయిర్ కీలవాడు పోకదారి కి 35 ఆర్ కా వర్గంమిలా శ్రోతలంతరాలకి జవాబులు 6-45 గ్రామసీమ కవులతీరిగము ప్రవచనం పి రంగారావుగారు గీతాలాప పి సుశీల త్రిపురసుందరి నిశీ పాలు మార్కెట్ధరలు జాతావరణము 8-15 నా కవిత ప్రవచనం శతకంతరస్వాము ఎలెక్ట్రికల్ కళ్ళద్వారం 8-30 కథా మాతాక్యరావు 8-50 శాస్త్రీయసంగీతం జయంతరావు గూండకర్. 9 ఆంగ్లమున వార్త 9 15 హిందీలో వార్త 9.30 పి శ్యామల టి. కె సరోజిని. 10-30 ముగింపు

సు (డా ము (బి)

ఉం 7 తెలుగున వార్త 7-15 ఉదయగానము. (బి) శ. పి శేషమాచారులు జయకుమార్ నాదామృతమద్యుయార్ ఎస్ ఎ సుబ్బారావుబాగ వరార్ 7.30 పిల్లలకార్యక్రమము తమిళమున 8 (ఎ) వరి.

మ: 1 (ఎ) వరి. 1-40 ధ్రిలంగీతం (బి) పాలిక్. నాయుడక్. అశోకీలాల. 1-50 తెలుగున వార్త 2 పిల్లలకుసంగీతము 2-15 బాలకుమార విద్యార్థుల రావు కె కదంబం (బి) పాలాకారిరావు పిలయ మహారి సీత తీరుమాయ వరలక్ష్మి పార్థి పైయం పి మూలా. ఎలమల్లు రత్నమల్లి కె. ఆర్. మహలింగం వేణువు టి కె. సుబ్రహ్మణ్యం వారవ్వరం 3 (ఎ) వరి

సాం: 5 30. (ఎ) వరి. 6.15 పాయంసంగీతం (బి) 6-30 గ్రామసీమల కార్యక్రమం స్వప్నమందిర గీతకారత 7 తెలుగున వార్త 7-15 గ్రామసీమల కార్యక్రమం స్వప్నసుందరి రెండవ భాగం 7-30 (ఎ) వరి 7 45 ఎస్ అలిక. 8-30 ఆర్ ఎస్ త్రినివాస 9 (ఎ) వరి 9-45 శ్రోతల కోరినపాటలు (బి) 10 30 ముగింపు.

హైదరాబాద్

ఉం 7 తెలుగున వార్త 7-15 తెలుగుసంగీతంలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 టి. కె. సరోజిని 7-35 వి. కృష్ణమ 8 ఆంగ్లమున వార్త 8-15 గీతమాల వి. త్రిపురసుందరి వి సుశీల 8-30 బయోలిన్ మిలంకిక్ వీలవాటు పోకదారి 8-50 భజన మాతాక్యరావు. 9-15 కాలవినోదం వస్తుపరిచయము ఉద్యోగవిషయము ప్రవచనం కొమ్మవాటు నాటక నటన ఎస్. లింగమూర్తి కాంగోపి

మ: 12-30 శాస్త్రీయసంగీతం ఆనంతరావు గూండకర్ 1 హిందీలో పిల్లలకార్యక్రమం 1-30 ఆంగ్లమున వార్త 1-40 పిలిలంగీతం (బి) 1-50 తెలుగున వార్త

సాం: 5-30 మహారాష్ట్రీయుల కార్యక్రమం. 6 ఆంగ్లమున వార్త 6-10 సినిమా ప్రకటనలు వాతావరణము 6-20 ఎయిర్ కీలవాడు పోకదారి కి 35 ఆర్ కా వర్గంమిలా శ్రోతలంతరాలకి జవాబులు 6-45 గ్రామసీమ కవులతీరిగము ప్రవచనం పి రంగారావుగారు గీతాలాప పి సుశీల త్రిపురసుందరి నిశీ పాలు మార్కెట్ధరలు జాతావరణము 8-15 నా కవిత ప్రవచనం శతకంతరస్వాము ఎలెక్ట్రికల్ కళ్ళద్వారం 8-30 కథా మాతాక్యరావు 8-50 శాస్త్రీయసంగీతం జయంతరావు గూండకర్. 9 ఆంగ్లమున వార్త 9 15 హిందీలో వార్త 9.30 పి శ్యామల టి. కె సరోజిని. 10-30 ముగింపు

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 10.

బియ్యం-వెంకటేశ్వర సేలంబియ్యం 1 నంబరు పదరసు 1-8 ఎక్స్పోర్టుకొమ్ము సేల్సుటాక్సుతోపాటు రు 78.6-0 పెట్టాలంగాడు టుం 114-12-0 మోటా బియ్యం 112 8-0 కీపుపెంకి టుం. 100-8 (బిపి) 191-0-0 మెంటి టుం 1-8 1,15.0

పేరుకోసగ (561 పా 1-8 పిల్లలోస్తా గుంటూరు మెడిన్ పేల్సుటాక్సుతో సహా) కడప రు. 170, 125

పేరుకోసగమాన ఎక్సుపెంట్-మీతో 3% కాటన్ (560 పా) రు. 635, 639

పెంకాయ మూ (37శ్రీ పొగుటగం పిన్నా) ఒకటి-

క్వేలా (ఎస్. ఎస్. బ్రాండ్) రు. 30-12-9

జొన్నలు

500 పౌండు గల బాదవ ఒకటి

అయనపూర్ రు. 470-0-0

పసలపూడి పేట రు. 480-0-0

పండుదార

పూర్వి 102-0-0

మోటిపాలి రు. 103-12-1

ఢిల్లీ మార్కెట్ ధరలు

ఇన్సీధర్ కురియా మిల్, సుందర్లాల్ దివ్యముల కమిషన్ ఏజెంట్లు గడోడియా మార్కెటు, ఢిల్లీ.

ఢిల్లీ, ఆగస్టు 9, 94½ పౌండు కుటుంబ 1 రకరకల పరిమాణాలు 275-0-0, అదనాలు 290 పా పిన్ పెక్ 100-0-0, లోపు 170- ఏకరువు మోటర్ 185-190 దక్కన్

నావలెను

అనేక రకముల గొప్ప తరగతి వార్నిషుచేసిన క్యాలెండర్లకు అర్హులు సంపాదించటానికి ఏజంట్లు కావలెను. పరభాగస్తులు అర్హతగలవారై యుండవలెను. కాంపిల్సుకు డి పాజిట్టు అవసరము. National Calendar Mfg. Co., Howrah

ధాతువర్ధని

ఉత్కృష్టమునకు ప్రత్యేకమైన కాష్ఠ కొవ్వులు, ఇంపీనత, గుండెదడ, మేహములు, విక్కాళ, అతిమూత్రం మొదలగు వాటిని ఇంద్రియమును వృద్ధిపరచి అధికసంతోషగతి కిచ్చును. ఫీసు రు 4-12.

వైద్య మార్తండ కుప్పుస్వామి
ఇండియన్ మెడికల్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ 2
(ఆంధ్ర జాతీయ వైద్య)

డాన్ మిల్సు హోజైరీ
బొంబాయి
వస్త్రములు (బనియన్లు) ఆర్. ఎన్ & బి. ఎన్.,
డ్రాయర్లు, సాక్సు, అన్నివైజాలలో. టోకు వ్యాపారమునకు తిరుగువారిని సంప్రదించండి:
మేత్ అండ్ కంపెనీ,
24, గోడాన్ వీధి, జి టి మద్రాసు
పోస్టు బాక్సు 120

బహిష్టు ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా "చుంబకి రేచని"ని ఉపయోగిస్తే, 14 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవచ్చును. అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసి ఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్. గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సుఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది: శాశ్వత గుణమిచ్చేది రు 6-0-0 తాత్కాలిక గుణమిచ్చేది రు 3-0-0.

పి పి ఖర్చు 14 ఆణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతనం, వరాల దౌర్బల్యం, శక్తిహీనత మందగొట్టుతనం మున్నగు వాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది 70 రోజుల ఉపయోగిస్తేచాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-8-0

KAVIRAJ C KABYATIRTHA
70 cornwalis street, Calcutta 6.

జాతకం ఉచితం

మీ పుట్టుం పేరైనా మీరు పుత్రరం వ్రాసేశే అయినా మాకు పంపితే, ప్రేమ ఆరోగ్యం వరీక్ష, రక్షణ ఆస్తులు, పెళ్లిళ్లు, కోర్టులు, కలహాలు మొదలైన విషయాలలో 12 నెలంతకు పూర్తి జాతకం పంపెదము. అన్ని కష్టములను పారద్రోలి, మీకు సుఖజీవితం సమకూర్చు "గుడ్ లక్ రింగ్" ఉచితంగా పంపుదుము

MAHAMUNI JOTISH ASHRAM
(A P M) Putlighar, Amritsar

కార్ బైడ్
గాస్ లాంతర్లు



కొత్త లాంతర్లు, దరలు తగ్గింపబడినవి. 10 సంబు గ్యారంటి. గవర్నమెంటు ఆఫీసులలో అప్రూవు కాబడినవి. మంచి నిర్మాణపు పంతపైన వెలతక్కువ అరీదుకు బయిరచోట్ల దొరకవు. అరీదు రు. 18/- లు. పోస్టేజివగయిరాలు. 5/- లు. మూడువారాలు తర్వాత అరీదు రు. 36/- లు.

STANDARD W. COMPANY
Post Box 288, Calcutta 1.

కుష్ఠు * బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటీ-చికిత్స. క్యాటలాగుఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కర శ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

మద్రాసు ప్రభుత్వ భూమి సంస్కరణలు

ఆచరణ సాధ్యంకావని కుంభకోణం మిరాశీదార్ల విమర్శ

కుంభకోణం, ఆగస్టు 8: కుంభకోణం మిరాశీదార్ల సమావేశం ఆర్. కందస్వామి మూపనార్ గారి అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగింది. రయత్వారీ భూమి అమరిక విధానంలో కొన్ని సంస్కరణలు తీసికొని వచ్చే నిమిత్తం మద్రాసు ప్రభుత్వ కమిటీ చేసిన సూచనలు ఆచరణయోగ్యాలు కావనీ, అని విస్పష్టాత్మకంగా ఉండి, ఎవరికీ మేలు చేయకపోగా, వివిధ వర్గాలమధ్య వైరుధ్యాన్ని కలిగించగల వని పొబ్బరిస్తూ ఒక వివేదికను ప్రభుత్వానికి సమర్పించ నిశ్చయించబడ్డది. రైతులుకానీ, భూస్వాములు కానీ ఆ సంస్కరణలను కోరటం లేదని సమావేశంలో ఉద్ఘాటింపబడ్డది.

భూస్వాముల గరిష్ఠ భూపరిధి 250 రూపాయల శిస్తును చెల్లించే దానికి మించరాదని కమిటీ చేసిన సూచనను సభాధ్యక్షుడు విమర్శిస్తూ, ఈ విధముగా అన్నారు: "అంటే భూస్వామికి ఏడాదికి 3 వేలకు మించి ఆదాయము వచ్చే భూమి ఉండరాదన్నమాట. ఇందులో భూస్వామి భాగం పెయ్యిరూపాయలే అవుతుంది. ఇందులో మళ్ళీ శిస్తుకట్టాలి. ఇక మిగిలేది ఎంత? ఈనాడు ఆఫీసు కార్యకర్తకూడా ఏడాదికి 600 రూపాయలకన్న ఎక్కువ ఆదాయం వస్తున్నది. కాబట్టి ఆ సూచన ఎంతమాత్రమూ ఆచరణయోగ్యంకాదు. గైరుహాజరు భూస్వాములను రద్దుచేస్తే భూములమీద పెట్టుబడి పెట్టేవారులేకుండా పోతారు. వ్యవసాయ కూలీలను ప్రభుత్వం కంట్రోలు చేయటంకన్నా, పరిస్థితులను పట్టి నాటంతట అవే సర్దుకు నేట్లు చూడాలి."

సమావేశం తయారుచేసిన నివేదికలో ఈ కింది అంశాలు ఉన్నవి:

(1) 250 రూపాయల శిస్తుకు మించిన భూమి ఉండరాదనటం అక్రమం. పోనియట్ అక్రమిత జర్మనీలో కే 250 ఎకరాలను ఉంచగా, ఇక్కడ పొలిక, ఇరవై ఎకరాలకు పరిమితంచేయటం న్యాయంకాదు. పరిమితి అన్నది ఇతర వాణిజ్య, వ్యాపారాలకు సమానంగా ఉండాలి.

(2) బొంబాయిఆక్టు వలనుసరించి 'వ్యవసాయదారు'డు దానికిఅన్వయం చెప్పటం సమగ్రంగాలేదు. సొంతకమతాలలో 'వరం' కమతాన్ని కూడా చేర్చాలి.

(3) భూములను వ్యవసాయదార్లకు మాత్రమే అమ్మవచ్చు నటం భారతరాజ్యాంగంలో ఇచ్చిన ప్రాథమిక హక్కులకు విరుద్ధం. కరణాలు వ్యవసాయదార్లుగా ధృవపరచిన వారికే అమ్మవలె నటం ధరలను తగ్గించివేస్తుంది. తద్వారా భూమి తక్కువ భాగ్యాంకులు దెబ్బతినగలవు.

(4) ఎప్పుడూ భూస్వామి రైతును మార్చడు. రైతే ఒప్పందపు షరతులు అమలు జరపడు. అయిదుసంవత్సరాల కనీస కాలు పరిమితిని నిర్మాయించట మంటే పరిహారం ఇవ్వకుండా చేయుటమే కాలుదారు సరిగా పనిచేయకపోతే, తొలగించే వీళ్ళుకూడా సూచింపబడలేదు.

(5) చిన్నపట్టాదార్లు ఇతరుల భూమిని కౌలుకుతీసుకుంటారు. పైదానివల్ల వారు అభూములను అభివృద్ధిచేయవచ్చును.

(6) ప్రభుత్వం ఒక గరిష్ఠ పరిమితిని నిర్మాయించి అదే న్యాయమైనదనటం న్యాయం కాదు. 'వరం' ఒప్పందాలను మార్చివేయటం యుక్తం కాదు. 45% మక్తాచాల తక్కువ వేసని కమిటీ కూడా అంగీకరిస్తున్నది.

7 ఆకస్మికంగా ఇటువంటి ప్రతిపాదనలను ఒక కాల పరిమితిలో సూచించటం న్యాయంకాదు. అట్లాగడువు సూచించటం వల్ల అప్పుడే ఆస్తిబదిలువల్లో కాలుగోలు వంతు తగ్గిపోయినవి.

8 భూమి ట్రిబ్యునల్సులో మిరాశీదార్లకు తగిన ప్రాతినిధ్యం ఉండాలి.

9 కమిటీ సూచనలలో కౌలుదార్లు కూడా ఎక్కువ భూమిని కౌలుకు తీసుకుని ఆదాయం పెంచుకునే వీలు లేకుండా పోతున్నది.

10 భూమి సరాసుతుల పరిహారం విషయంలో చేయబడిన సూచనలు ఎన్నో దావాలకు దారితీయగలవు.

11 రైతులకు గృహ సౌకర్యాలు కల్పించాలన్న సూచనకు మిరాశీదార్లు కూడా ఆమోదిస్తున్నారు.

12 కమిటీ సూచనల అమలుకు ప్రభుత్వం చాల వ్యయపరచ వలసి వుంటుంది.

ఉద్యోగవార్తలు

మదరాసు, ఆగస్టు 9: సిటీ సివిల్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జి శ్రీ ఇ. కృష్ణమూర్తిస్థానే శ్రీ ఎ. రంగనాథం చెట్టిని ప్రిన్సిపల్ జడ్జిగ నియమించారు.

శ్రీ ఇ. కృష్ణమూర్తిగారిని శ్రీ వి. యస్. దీక్షితులు స్థానే తూర్పుగోదావరి జిల్లాజడ్జిగ నియమించారు.

కలవుమండి రాగానే శ్రీ వి. ఆర్. సోమయాజులుగారిని ఉత్తరప్రాంత చీఫ్ ఆపరేషన్ ఇంజినీరుగ నియమించారు.

శ్రీ డి. కోటేశ్వర రావు గారిని చిత్తూరులోని జమీందారీలరద్దుట్రిబ్యునల్ మూడవసభ్యుడుగనియమించారు.

శ్రీ సి. రామచంద్రయ్య చెట్టిగారిని శాశ్వతికంగా శ్రీకాకుళంలో జిల్లా సప్లయి ఆఫీసరుగా నియమించారు.

ఇండియా పాకిస్తాన్ సంబంధాలు

ఇరాన్ నాయకుడికి జమయత్ ఉల్ ఉలేమా కార్యదర్శి అభ్యర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 9 "ఇండియాతో సంయుక్తంగా యుద్ధాన్ని బహిష్కరిస్తూ ఒక ప్రకటన చేయడానికి అంగీకరించమని పాకిస్తాన్ పై ఒత్తిడి చేయవలసిన"దని కోరుతూ జమయిత్ ఉల్ ఉలేమా హింద్ కార్యదర్శి మౌలానా హిఫ్జుల్ రహమాన్ ఇరాన్ నాయకుడు పయ్యద్ అబ్దుల్ ఖాసిమ్ ఆయతుల్లాకు ఒక తంతివార్త పంపారు.

ఇండియా, పాకిస్తాన్ మధ్యనున్న వివాదాలన్నిటి నిష్పాక్షియుతంగా పరిష్కరించు కొనవలసినదని కోరుతూ ఇరాన్ నాయకుడు ఖాసిమ్ ఆయతుల్లా లోగడ పాకిస్తాన్ ప్రధానికి ఒకసందేశం పంపారు. ఇరానియన్ నాయకునికి పంపిన తంతివార్తలో మౌలానా హిఫ్జుర్ రహమాన్ ఇలా తెలియపరిచారు:- "ఇండియా, పాకిస్తాన్ మధ్య యుద్ధభయం లేకుండాచేసే నిమిత్తం అట్టిప్రకటన చేయవలసియున్నది. ఈ ఉభయదేశాలమధ్య వివాదాలను శాంతియుతంగానే పరిష్కరించు కోవాలని మేము కూడా కోరుకున్నాము. అయితే, ఇతరదేశాల పత్రికలలోని వ్యాఖ్యానాల వల్ల ప్రపంచానికి యీ వివాదాలకు సంబంధించిన వాస్తవవిషయాలు తెలియకుండా పోయినవి. పశ్చిమపాకిస్థాన్ వాసుల క్షేమంకొరకు వుండడానికి ఇండియా నిరాకరించినది. అందువల్ల పాకిస్తాన్ రోడ్డాటులో తమలక్ష్యాలు సాధించుకోవడానికి బ్రిటిష్ పాకిస్తాన్ వాదనను బలపరుస్తున్నది. గత కొనసాగుతున్నంతసేపు యీ వివాదాలను కొంతవర్తనాలుగా యీ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించు కొనడానికి ఇండియా ప్రయత్నిస్తూ వచ్చినది. అయినా, పాకిస్తాన్ ప్రభుత్వం అసత్యప్రచారం కొనసాగిస్తున్నది. ఇండియాలో యుద్ధవాతావరణం జరగడంలేదు. ప్రజలను రెచ్చగొట్టేప్రయత్నాలు లేవు. ఇండియాదు రాక్రమణకు పూనుకొనవచ్చు నంటూ పాకిస్తాన్ చేసిన ఆరోపణ నిరాధారమైనది. పాకిస్తాన్ మొదటతన సైన్యాలను సరిహద్దుకు పంపినది. అందువల్ల ఇండియా సైన్యాల సమీకరణ సమంజసంకాదని పాకిస్తాన్ చేసిన ఆరోపణ కూడా చెల్లదు."

హిందూ ధర్మశాస్త్రి సవరణ బిల్లు

పార్లమెంటు కాంగ్రెసు పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 8: రివిజిన్ అధ్యక్షుని ఉపన్యాసంలో నిలిపివేయబడిన ప్రభుత్వ విధానాలను, కార్యక్రమాలను కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

అంతేగాక హిందూ ధర్మశాస్త్ర సవరణ బిల్లు పార్లమెంటు ఈ సమావేశంలో ఆమోదింపబడాలన్న విషయాన్ని గూడా పార్టీ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

పార్టీ సమావేశం రెండు గంటలపాటు జరిగింది. పండిట్ నెహ్రూ, శ్రీయుత్ రాజాజీలు ఈ చర్చల్లో ప్రముఖంగా పాల్గొన్నట్లు తెలుస్తున్నది.

ఆగస్టు 10, 11 లలో అధ్యక్షుని ఉపన్యాసం పార్లమెంటులో చర్చకు వస్తుంది. అప్పుడు ధన్యవాద తీర్మానాన్ని కాంగ్రెస్ పార్టీ సభ్యుడుగాక, స్వతంత్ర సభ్యుడు శ్రీ జయపాల్ సింగ్ ప్రతిపాదిస్తారు. డా॥ పాల్ మార్ బలపరుస్తారు.

'ఇండియా రూపాయి విలువ పెంచాలి'

మాజీ ఆర్థిక మంత్రి అభిప్రాయం

బొంబాయి, ఆగస్టు 9: "1949లో రూపాయి విలువతగ్గింపు యొక్క అశయం-ఆర్థిక వైజ్ఞానిక పరిస్థితిని బలపరచటమన్నది సాధించబడ్డది. ఇప్పుడు మళ్ళీ రూపాయి విలువను పెంచటం వల్ల, మన విదేశీ ఆర్థిక వ్యవహారాలకు ఇబ్బంది రాకుండానే, మన దేశీయ ఆర్థికవ్యవహారాలను బలపరచవచ్చును. విలువ పెంపకపు రేటును మనకు గట్టి నమ్మకం ఉన్న పరిమాణంలోనే మొదట్లో నిర్మాయించవచ్చును అని భారత మాజీ ఆర్థిక మంత్రి డా॥ జాన్ మత్తయ్ తారాస్ క్వార్టర్లీ పత్రికలో సూచించారు.

ప్రస్తుతం బ్రిటిషు ద్రవ్యమూలంలో రూపాయి మారకపు రేటును, రూపాయికి 1 షిల్లింగు 6 పెన్నీలను అంటే పౌనుకు 13 రూపాయల చొప్పున నిర్మాయించటం సూచిదని ఆయన సూచిస్తున్నారు. ఈ మార్పుల వల్ల కలిగేలాభాలివి: అని మత్తయ్ చెప్తున్నారు.

1 విదేశాలనుంచిదిగుమతి చేసుకునే ఆహార ధాన్యాలకూ, యంత్రసామగ్రికి తక్కువ రూపాయలను చెల్లిస్తే సరిపోతుంది. (2) వ్యాపారంలో కొంత అభివృద్ధికలుగుతుంది. (3) వ్యాపారలావాదేవీల చెల్లింపు సమస్య క్లిష్టం కాకుండా నిలుస్తుంది. (4) కస్టమ్సు ఆదాయం కొంత తగ్గుతుంది కాని ఖర్చులు తగ్గించుకుంటే సరిపోతుంది.

సింహళ భారతీయులు

రెజిస్ట్రేషన్ కాలపరిమితి పొడిగించడానికి ప్రధాని నిరాకరణ

కొలంబో, ఆగస్టు 8: సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయించుకొనడానికి లోగడ భారతీయులకు, పాకిస్తానీలకు ఇవ్వబడిన కాలపరిమితి పొడిగించడానికి ప్రధాన మంత్రి సేనానాయకే తిరోజన నిరాకరించారు.

ప్రతినిధుల సభలో బడ్జెట్ పై చర్చల సందర్భంలో ఆకాశ పరిమితి పొడిగించవలసినదని శ్రీ సి. వి. వేలు పిళ్ళై అభ్యర్థించారు. రెజిస్ట్రేషన్ కమిషనరు గ్రాంట్సుకుగాను ప్రతిపాదించబడిన డిమాండ్సుపై ప్రసంగిస్తూ ఆయన ఇలా చెప్పారు: "కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు ఫారములు కొరతకూడా ఏర్పడినది. అందువల్ల రెజిస్టర్ చేయించుకొనడానికి లోగడ యిచ్చిన కాలపరిమితిని పొడిగించవలసి ఉన్నది."

కమ్యూనిస్టు సభ్యుడు పీటర్ కెన్యాన్ ఇలా చెప్పారు: "ఆఖరి రోజు ఆగస్టు 8 వ తేదీ సెలవుదినం కావడంచేత సోమవారం ఆగస్టు 6 వ తేదీని కొన్ని దరఖాస్తులు దాఖలు చేయబడినవి. అప్పటికే కాలపరిమితి ముగిసినదనే సాకుపై ప్రభుత్వం వాటిని నిరాకరించకూడదు. మరొక విషయంకూడా ఉన్నది. ఇండియాలో ఆస్తులు ఉన్నాయనే కారణంపై కొందరు భారతీయుల దరఖాస్తులను నిరాకరించడం జరిగినది. పౌరసత్వం వల్లనో, మరొక విధంగా ఇండియాలో ఏవో ఆస్తులు సంక్రమించినవన్న కారణంపై వారు సింహళంలో శాశ్వత నివాసం ఏర్పరచు కొనవలసిన అవసరంలేదని చెప్పడం తగదు. కొందరు భారతీయులను ప్రముఖ పౌరులుగా రిజిస్టర్ చేయించుకొనవలసి యున్నది. ప్రభుత్వ ఆక్షేపణ పరిగణించ దగినదైతే పౌరులు కావడానికి అట్టి గౌరవనీయులకు అర్హతలేదనే చెప్పాలి."

సింహళ భారతీయ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ కె. కుమార వేలు ఇలా ప్రకటించారు: "క్రిందటి ఏడాది అక్టోబరునెలలో దరఖాస్తు ఫారములు లేకని కమిషనరు వారు తెలియ పరిచారు. ఆ తరువాత ఎన్నో శేషములు వ్రాసినా ఇంతవరకు దరఖాస్తు ఫారములు చేరలేదు. సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయించుకొనడానికి దరఖాస్తులు పెట్టుకుని భారతీయులకు ఇంకా ఎన్నో ప్రతిబంధకాలు కల్పించబడినవి. దరఖాస్తుదారులు తాము భారతీయులేనని ఋజువు పరచుటలో వాలని కమిషనర్ వాదన."

చర్చలకు సమాధానంగా సేనానాయకే ఇలా చెప్పారు:-

"సింహళ పౌరులుకానోరు భారతీయులకు ఇక్కడ జీవనాధారం ఉన్నదని ఋజువుపరచు కొంటేచాలు. ఆ విషయం ఋజువుపరచు కొనడానికి కొన్ని అధారాలను చూపవలసివున్నది. పౌరులుగా రిజిస్టర్ చేయించుకొనడానికి రెండుసంవత్సరాల వ్యవధి ఇవ్వబడినది. కాని సింహళ భారతీయ కాంగ్రెసు 14 సూపాలపర్యంతం రెజిస్ట్రేషన్ బహిష్కరించినది. తితిమ్మా పదిమూపాలలో భారతీయులు రెజిస్టర్ చేయించుకొనలేక పోతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించలేదు. ఇప్పుడు ఒకేసమయంలో యింతమంది రెజిస్టర్ చేయించుకొనడానికి తయారై ప్రభుత్వానికి తిప్పని చెబుతున్నారు. భారతీయులకు పాకిస్తానీలకు మాత్రమే యీ సౌకర్యం కల్పించిన కారణంచేత వారు తాము భారతీయులని ఋజువు పరచుకొనవలసి యున్నది. రెజిస్టర్ చేయించుకొనడానికి సింహళ భారతీయ కాంగ్రెసు ఆకస్మికంగా నిర్మాయించినది. అందువల్లనే దరఖాస్తు ఫారములకొరత ఏర్పడినది. అయినా నాకు తెలిసినంతవరకు 2,75,000 ఫారములను ముద్రించడం జరిగినది."

ఓటర్ల పట్టికలనుండి భారతీయుల పేర్ల తొలగింపు

కొలంబో, ఆగస్టు 8: కేగల్లే న్యాయాధిపతి తీర్పును సింహళం సుప్రీంకోర్టు కూడా ధృవపరిస్తే ప్రభుత్వం రాజ్యాంగ చట్టాన్నే సవరణ చేయగలదని సింహళ ప్రధాని సేనానాయకే ఈరోజున ప్రతినిధుల సభలో ప్రకటించారు.

సింహళ పౌరుడుగా రిజిస్టర్ కాని కారణంచేత ఓటర్లపట్టిక నుండి లోగడ ఒక భారతీయుని పేరు తొలగించబడినది. ఆదర్శ న్యాయరహిత మైనదనీ, 1941 సింహళ పౌరస్వత్వ చట్టం రాజ్యాంగ చట్టానికి విరుద్ధమైన కారణం చేత చెల్లనేరదనీ కేగల్లే జిల్లా న్యాయాధిపతి తీర్పు చెప్పారు. ఆ తీర్పుపై సింహళ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీలు చేసినది.

రెండు లక్షలమంది భారతీయుల పేర్లను ప్రభుత్వం ఓటర్లపట్టికలనుండి తొలగించివదని సింహళ భారతీయ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ ఎస్. తొండైమాన్ ప్రతినిధుల సభలో ఆరోపించారు. ఒక నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్యను 19,000 నుండి 2,000 పు తగ్గించడమైనదని ఆయన చెప్పారు. ఈ పరిస్థితిలో ఎన్నికలు జరపడం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు.

సింహళ పౌరులుగా రిజిస్టర్ చేయించుకొనడానికి భారతీయులు పెట్టుకున్న దరఖాస్తులపై నిర్ణయం జరుగకుండా వారి పేర్లను ఓటర్ల పట్టికలనుండి తొలగించడం తప్పని అలీజ్ అభిప్రాయపడ్డారు.

తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు ఎన్నికలు

పోటీలేకుండా ఎన్నికైన అభ్యర్థులు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఆగస్టు 8 తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసు సంఘానికి యీ దిగువవారు ఆయా తాలూకాల నుంచి పోటీలేకుండా ఎన్నికైనారు.

రామచంద్రపురం తాలూకా: పట్టమట్ట శేషగిరిరావు; సున్న కామరాజు; కాలిపాటి వెంకట్రాయుడుదారి; కొక్కంటి వెంకట్రాయుడు గారు; దేవరపల్లి సుబ్బారావు; బులుసుప్రభాకర పట్టాభి రామయ్య; ఆవంట వీరాస్వామిగారు; చిట్టూరి అప్పారావు; పలమాటి పట్టాభిరామయ్య; చినుకు పాటి వీర్రాజు; అడపా వీర్రాజు; ఉప్పెర్ల లక్ష్మణరాయణ; సుత్యాల వెంకన్న" అనుపిండి శ్రీరామచంద్ర మూర్తి; ముత్యాల వెంకన్న; ద్వారంపూడి రాజాకృష్ణారెడ్డి; పడాల రామారెడ్డి; ముల్లంగి వీరరాఘవరెడ్డి; పడాల సత్యనారాయణరెడ్డి, మల్లిడి రామారెడ్డి; చుండ్రుకురాజు; కంటిపూడి రామన్న; అనపర్తి సుబ్బారాయుడు; బులుసు సూర్యనారాయణ మూర్తి గారలు.

కాకినాడ తాలూకా:— కర్రి సుబ్బన్న; దాట్ల వెంకటసుబ్బరాజు; బాలిశెట్టి వెంకట్రావు, యార్లగడ్డ తమ్మయ్య, పేపకాయల ఉప్పయ్య, నత్తుల సింహాద్రిరావు; పెంకే సుందరేశ్వర్రావు; పాలగ్రామ వెంకయ్య; దుద్దుంపూడి సత్యనారాయణ; బిరుదా సూర్యనారాయణ; విళ్లు వెంకట్రావు; మర్ల అప్పయ్యశాస్త్రి; యనమండ్ర సూర్య నారాయణ; బెలుసుచింట్ల సత్యం; కోటగిరి అద్యుతరావు; రేమెల్ల తిరుపతిరావు; జేలేడీ గడ్డయ్య; వీరంరెడ్డి కొండయ్య; సుంకర రామచంద్రరావు; కొండపల్లి అప్పెన్న; ఇంటిశీతాపతిరావు; తిల్లాప్రగడ జగన్నాథరావు; కొండపల్లి కన్నయ్య; పైండా వెంకటనారాయణ; గంగాబత్తుల సత్యనారాయణమూర్తి; పూసర్ల సూర్యనారాయణ; డొంక వెంకట్రాజు.

పిఠాపురం తాలూకా: వెంకటజగ్గారావు రాపుజువ్వల సూరిరాజారావు; శాపు వెంకటరావు జ్యోతుల కాశీవిశ్వామి; యీళ్ళ సూర్యనారాయణమూర్తి; అల్లాడి వెంకటస్వామి; జ్యోతుల చెల్లారావు; పెలికాని సూర్యారావు; పేకే వెంకన్న; అల్లుమల్లు నారాయణచక్రపాణి; చక్రవర్తుల పత్తిరాజు; మాదేపల్లి తమ్మయ్య.

రాజోలు తాలూకా: (గంధిమూల స్వామి; పళ్ళలక్ష్మీనారాయణ; నూరిసెట్టి వెంకటస్వామినాయుడు బలబలశ్రీరామమూర్తి; చేకూరివరసింహ్మరాజు; ఎనుముల బాటిరాజుకనుమూరి విశ్వనాథరాజు; దారపురెడ్డి వెంకటరెడ్డి, బిక్కినిబుచ్చిరాజు; దంతిలూరి గోపీచందు కంతేటి నర్సింహరాజు, ముప్పర్తి వెంకటరత్నం; బలవల గంగాధరరావు.

రాజమండ్రి తాలూకా: కాకుమూరి మూర్కంతేయులు; 3 సమయంతుల సుబ్బారావు; 3 కొత్తఅచ్చయ్య; 4 కొత్త శీతారామస్వామి; కరేమెల్ల వెంకటరమణయ్య; మొలగాడి సూర్యనారాయణ మూర్తి; మొగతేడకల వీరన్న; బద్దిరెడ్డి పెదవీరయ్య; బెలుగుబంటు వీరరాఘవులు; వల్లభశెట్టి వెంకట్రావు రావుల సూర్యారావు.

తుని తాలూకా: కుప్పిలి ఆదినారాయణ పట్నాయకు; కంతేటి శీతారామయ్యరాజు; విసమల అప్పారావు; గోసుల తాళ్ళరాజు; చోడ్రాజు సత్యనారాయణరాజు; చింతకాయల చిన్నారాయణమూర్తి; విచారపు సింహాచలం; దంతులూరి సూర్యనారాయణరాజు.

అమలాపురం తాలూకా: పుసులూరి సూర్యప్రకాశరావు; పరస్వతుల రామమూర్తి; గాదిరాజు రామరాజు; పళ్ళ వెంకట్రావు; పెమ్మెత్సి పోసురాజు; సూకల సత్యనారాయణమూర్తి; బుద్ధిరాజు వెంకట సూర్యజగన్నాథరాజు; గోలకోట నరసింహ మూర్తి; ఆకుల కృష్ణమూర్తి; నిమ్మకాయల వెంకన్న నాయుడు; జోస్యుల వెంకట సత్యన్నారాయణమూర్తి; బయ్యవరపు వెంకటస్వామి; పేగేసిన శివరామరాజు; పలాది సత్యనారాయణమూర్తి; కల్లేపల్లి తిరుపతిరాజు; పడింపల్లి సత్యనారాయణరాజు; పేరికా మేశ్వరశర్మ; అయ్యల సోమయాజుల వెంకట్రావు; జగతా సూర్యనారాయణ; కట్టా నరసింహమూర్తి; పడింపల్లి లక్ష్మీపతిరాజు; రుద్రరాజు పుల్లంరాజు; రుద్రరాజు కృష్ణంరాజు; పూపూరి అబ్బాజీ; పకాపెని తమ్మేశ్వర్రాజు.

కొత్తపేట తాలూకా:- పైద్రాజు బంగార్రాజు; కాశీచైనుల సూర్యనారాయణ; గుడిమెట్ల వెంకటరెడ్డి; బండారు పెదవెర్రయ్య; మంతెన వెంకటసూర్య సుబ్బరాజు; బండారు వెంకట్రాజు; సుంకర నరసింహం; పీరా బాగారావు; పుయ్యూరి సూర్యనారాయణ రాజు; ఇంద్రకంటి పతంగ నారాయణావధానులు.

భద్రాచలం తాలూకా:- కోటగిరి కొండలరావు; వీరమాచనేని సుబ్బారావు; పనమా వెంకటేశ్వర్రావు; పైరెడ్డి సుబలినాయుడు; బుచ్చు వెంకట్రామ లక్ష్మీవరసింహం; కురుచేటి వెంకట సుబ్బారావుగుప్త; దూడా వీరాస్వామిరెడ్డి.

ఇంకా 27 జిల్లాకాంగ్రెసు స్థానములకు పోటీయున్నది.

శ్రీకాకుళం జిల్లా

పోటీలేకుండా కొందరి ఎన్నిక

శ్రీకాకుళం, ఆగస్టు 8 శ్రీకాకుళం జిల్లాలోని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల స్థానములలో ఒక్క పార్వతీపురం నియోజక వర్గానికి తప్ప మిగిలిన 7 స్థానములకు అభ్యర్థులు దరఖాస్తులను దాఖలు చేశారు. పోటీచేయటకు శ్రీ మూడోగుర్తు కామేశ్వరరావు బి. ఎ. బి. యల్ గారున్నూ సాలూరుకు శ్రీ అల్లు రెడ్డి నాయుడు గారున్నూ పోటీలేకుండ ఎన్నుకోబడ్డారు.

పెద్దకాపు నియోజకవర్గానికి కిలకుబ్బారావు, జనాబ్ అబ్దుల్ రహీముఖాన్ గార్లున్నూ; గరుగబిల్లి (పార్వతీపురం తాలూకా) కి దారపు రెడ్డి బలరామయ్య, ఊణ్ణ బంగారయ్య గార్లును, పర్లాకిమిడికి-గేదల సింహాద్రి నాయుడు, త్రిపురాన రంగనాథరావు గార్లునూ, ఇచ్ఛాపురానికి-చెందాళం వెంకట జగన్నాథరావు, బొడ్డు కృష్ణమూర్తిగార్లునూ, పేర్ మహమ్మదీపురం-శ్రీయుతులు కాకూరు రామకృష్ణారావు, యన్. సత్యనారాయణ పాండ అప్పలసూరి, పాలిశెట్టి సూర్యనారాయణగార్లునూ అభ్యర్థులుగా నిలిచారు.

అక్రమంగా పంచదార నిలువ చేయడం

పార్లమెంటులో శ్రీ మున్షీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 8: మార్కెటులో యథేచ్ఛగా విక్రయించడానికి ప్రభుత్వం కేటాయించిన పంచదారను వ్యాపారస్థులు, పరిశ్రమల యజమానులు అక్రమంగా నిలవచేస్తున్నట్లు గోచరిస్తున్నదని ఆహారశాఖ మంత్రి శ్రీ కె. ఎం. మున్షీ, ఈరోజున పార్లమెంటులో ప్రకటించారు.

శ్రీ ఆర్. కె. సిధ్వా ప్రశ్నకు సమాధానంగా ఆయన ఇంకా ఇలా చెప్పారు:-"పంచదార ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడిన సమయంలో పంచదార పరిశ్రమ ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేసి, ధరలు పెరిగినట్లయితే సంభవించే పరిణామాలను వారికి తెలియపరిచాను. ఇప్పుడు ధరలు తగ్గుతున్నవి.

"చవకగా పంచదార విక్రయించేదుకాణాలను మిల్లులే స్థాపించాలనే ప్రతిపాదన ఉన్నది. యథేచ్ఛగా విక్రయించడానికి కేటాయించే పంచదారపై కంట్రోలు లేదు. అయినా ఈ వ్యాపారంలో అక్రమాలు జరుగకుండా చూడడానికి ప్రభుత్వం తగిన చర్యలు జరుపుతుంది."

మద్రాసుకు రావలసిన బియ్యం

మద్రాసు, ఆగస్టు 9: జవరినుంచీ చెన్నరాష్ట్రానికి ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 84 వేల టన్నుల బియ్యంలో 60 వేల టన్నులు మాత్రమే వచ్చినాయి. ఇంకా 24 వేల టన్నులు రావలసి ఉన్నాయి. ఆగస్టు మాసానికి 89 వేలటన్నుల బియ్యాన్ని కేటాయించారు. చెన్నరాష్ట్రానికి కేటాయించిన 1.5 లక్షల టన్నుల గోధుమలలో 1.49 లక్షల టన్నులు వచ్చినట్లు 3.49 లక్షల టన్నుల ఇతర ఆహారధాన్యాలలో 1.95 లక్షల టన్నులు వచ్చినవి. లక్ష టన్నుల గోధుమకు ప్రత్యామ్నాయంగా బియ్యం పంపిస్తారేమోనని మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వము వ్రాయగా సమాధానం రాలేదు. అందువల్ల భారతప్రభుత్వం ద్వారానే బియ్యానికి బదులు గోధుమ ఎక్కడైనా ఇస్తారేమోనని మద్రాసు ప్రభుత్వం వారు కనుక్కుంటున్నారు. కాల్పు పారిశ్ర